

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
రంగారెడ్డి
మంగళవారం | నవంబర్ 21 2023 | www.navatelangana.com



- సైంటిస్ట్ రఘునందన్
- సుందరయ్య విజ్ఞాన కేంద్రం గచ్చిబౌలి ఆధ్వర్యంలో బాలోత్సవం

పిల్లలలో శాస్త్రీయ ఆలోచన పెంపొందించాలి


నవతెలంగాణ-మియాపూర్

పిల్లల శాస్త్రీయ ఆలోచన పెంపొందించాలని సైంటిస్ట్ రఘునందన్ అన్నారు. సుందరయ్య విజ్ఞాన కేంద్రం, గచ్చిబౌలి ఆధ్వర్యంలో బాలోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్లానేటరీ సొసైటీ ఆఫ్ ఇండియా అధ్యక్షులు రఘునందన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల్లో ప్రశ్నించే తాత్వాన్ని అలవర్చుకోవాలని అన్నారు. శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలన్నారు. గ్రహాలు, గ్రహనాలపై ఉన్న అపోహలు తొలగించుకోవాలని సమాజ అభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు. సుందరయ్య విజ్ఞాన కేంద్రం పిల్లల్లో సృజనాత్మకతను పెంచే కార్యక్రమాలను నిర్వహించటం అభినందనీయం అన్నారు. ఈ సందర్భంగా పిల్లలు అడిగిన వివిధ ప్రశ్నలకు సమాధానాలు చెప్పారు. కార్యక్రమంలో వివిధ పాఠశాలల విద్యార్థులు 550 మంది పాల్గొన్నారు. భాద్యులు ఆర్.సాంబశివ రావు, విజయ్‌కుమార్, శ్రీనివాస్ రావు, రవీందర్, అనిల్, సిబ్బంది పాల్గొన్నారు.




గెలుపు కోసం కాంగ్రెస్ అభ్యర్థి బుయ్యని తండ్లాట

- బీఆర్ఎస్‌ను వీడి మరీ కాంగ్రెస్ నుంచి టికెట్ పొందిన బుయ్యని మనోహర్‌రెడ్డి
- ఎమ్మెల్యే బరిలో అన్నీ అడ్డంకులే...
- సీనియర్లతో కుదరని సయోధ్య
- కొత్త, పాత నేతల మధ్య విభేదాలు
- కేవలం టికెట్ కోసం వచ్చాడని బుయ్యనిపై ఆరోపణ
- స్థానికేతరుడన్న ముద్ర
- కీలక సమయంలో కలహాలు
- పాతాళానికి కాంగ్రెస్ గ్రాఫ్



తాండూర్ కాంగ్రెస్‌లో సీన్ రివర్స్..



'బండ్లు ఓడలు అవుతాయి.. ఓడలు బండ్లు అవుతాయి..' అనే సమేత ఇప్పుడు తాండూర్ కాంగ్రెస్‌కు అచ్చంగా సరిపోతుంది. సిట్టింగ్ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డిని ఢీ కొట్టేందుకు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన డీసీసీబీ చైర్మెన్ మనోహర్‌రెడ్డికి కాంగ్రెస్ టికెట్ కేటాయించింది. మొదట బుయ్యనిని వ్యతిరేకించిన స్థానిక కాంగ్రెస్ నేతలు అధిష్టానం జోక్యంతో సైలెంట్ అయ్యారు. దాంతో ఇక్కడ కాంగ్రెస్ జెండా ఎగురుతుందని అందరూ భావించారు. కానీ కొద్ది రోజుల్లోనే అభ్యర్థి బుయ్యని మనోహన్‌రెడ్డి వ్యవహార శైలితో సీన్ మొత్తం రీవర్స్ అయింది. కొత్త, పాత నేతల మధ్య సయోధ్య కుదరకపోవడం, సీనియర్లను పట్టించుకోకపోవడంతో బుయ్యనిపై వ్యతిరేకత మొదలైంది. కేవలం టికెట్ కోసమే వచ్చాడన్న వాదన ఓ వైపు ఉంటే.. స్థానికేతరుడన్న వాదన మరోవైపు వినిపిస్తోంది. బుయ్యని ఒంటెద్దు పోకడలతో పార్టీ గ్రాఫ్ అమాంతం పాతాళానికి పడిపోయింది.

తాండూర్‌లో ఓటమి అంచులకు నెట్టబడుతున్న కాంగ్రెస్ గ్రాఫ్‌పై కథనం.

2లో...

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

కదం తొక్కిన ఎర్రదండు



- మంచాలలో జెండా ఊపి ర్యాలీని ప్రారంభించిన రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్‌వెస్లీ
- బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటే ..
- పార్టీ ఏపీ రాష్ట్ర మాజీ కార్యదర్శి మధు
- 3 మండలాలను చుట్టిన భారీ బైక్ ర్యాలీ
- వేలాదిగా పాల్గొన్న సీపీఐ(ఎం) శ్రేణులు

- ఇబ్రహీంపట్నం నియోజకవర్గ వ్యాప్తంగా భారీ బైక్ ర్యాలీ
- సీపీఐ(ఎం) ఇబ్రహీంపట్నం అభ్యర్థిని గెలిపించాలని పిలుపు



నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

ఇబ్రహీంపట్నంలో ఎర్రదండు కదం తొక్కింది. ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే సీపీఐ(ఎం) అభ్యర్థికి యాదయ్యను గెలిపించాలని పిలుపునిచ్చింది. ర్యాలీకి వేలాదిగా తరలివచ్చిన సీపీఐ(ఎం) శ్రేణులతో మంచాల, యాచారం, ఇబ్రహీంపట్నం మండలాలు ఎరుపుమయమయ్యాయి. ఈ ర్యాలీని మంచాల మండల కేంద్రంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ ప్రారంభించారు. యాచారం మండలం మేడిపల్లిలో సీపీఐ(ఎం) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర

మిగతా 2లో...

దేశానికి బీజేపీ అత్యంత ప్రమాదకరం

- బీఆర్ఎస్, కాంగ్రెస్ మోసపూరిత మాటలు నమ్మొద్దు
- సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యుడు పి.మధు
- ఇబ్రహీంపట్నం అభ్యర్థి యాదయ్య తరపున ప్రచారం

వార్త మెయిన్ పేజీలో...

ఆడిటోరియం స్లాబ్ కూలి ఇద్దరు కూలీలు మృతి

- పది మందికి గాయాలు
- క్షతగ్రాతులను ఆస్పత్రికి తరలింపు
- రంగారెడ్డి జిల్లా మొయినాబాద్‌లో ఘటన
- మృతులు వలస కూలీలు



వార్త మెయిన్ పేజీలో...

9న నేషనల్ లోకాదలత్ సద్వినియోగం చేసుకోండి



● జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె.సుదర్శన్

నవతెలంగాణ-వికారాబాద్ కలెక్టరేట్

డిసెంబర్ 9న నిర్వహించే నేషనల్ లోకాదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి కే.సుదర్శన్ సూచించారు. సోమవారం బార్ అసోసియేషన్ హాల్‌లో సమావేశం నిర్వహిం చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాద బీమా కేసులు రాజీ మార్గం ద్వారా పరిష్కారం చేసేందుకు ఇన్సూరెన్స్ కంపెనీ ప్యానెల్ న్యాయవాదులు కృషి చేయాలన్నారు. దీర్ఘకాలంగా కోర్ట్ లలో పెండింగ్ ఉన్న కేసుల్లో రాజీ కోసం ప్రయత్నం చేయాలన్నారు. సివిల్ కేసులు లోక్ అదాలత్‌లో రాజీ అయితే కట్టిన కోర్ట్ ఫీజు తిరిగి ఇస్తామన్నారు. రాబోయే నేషనల్ లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు రాజీ అయ్యేలా చూడాలని న్యాయవాదులకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సివిల్ జడ్జి డి.బి. శీతల్, జూనియర్ సివిల్ జడ్జి కే.శ్రీకాంత్, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జనార్దన్‌రెడ్డి, సీనియర్ న్యాయవాదులు, ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు.

'శేరిలింగంపల్లి బీఆర్ఎస్ గెలుపు ఖాయం'



నవతెలంగాణ-మియాపూర్

బీఆర్ఎస్ గెలుపు ఖాయమై అయిందని గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ సాయిబాబా అన్నారు. శేరిలింగంపల్లి ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే అరెకపూడి గాంధీని భారీ మెజార్టీతో గెలిపించాలని గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా సోమవారం సోఫా కాలనీ, గోపన్ పల్లి తాండలో పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధికి సమాన ప్రాధాన్యత కల్పిస్తుందన్నారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ నిరంతరం సేవచేసిన నాయకుడు, మన కష్టసుఖాల్లో పాలుపంచుకుని అనునిత్యం మనకు అండగా నిలిచిన నేత గాంధీని మళ్లీ ఆశీర్వదించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో బూత్ కమిటీ సభ్యులు, బూత్ ఇన్‌చార్జిలు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గంజాయి రవాణా చేస్తున్న వ్యక్తి అరెస్ట్

● 65 కిలోల గంజాయి స్వాధీనం



నవతెలంగాణ-చందానగర్

గంజాయి రవాణా చేస్తున్న వ్యక్తిని శేరిలింగంపల్లి ఎక్సైజ్ పోలీసులు అరెస్ట్ చేశారు. అతని వద్ద నుంచి 65 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలు శేరిలింగంపల్లి ఎక్సైజ్ కార్యాలయంలో జిల్లా డీపీఈఓ సత్యనారాయణ వెల్లడించారు. ఎన్నికల బందోబస్తులో భాగంగా ఆదివారం రాత్రి శేరిలింగంపల్లి రైల్వే స్టేషన్ వద్ద శంషాబాద్ , శేరిలింగంపల్లి ఎక్సైజ్ పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఒరిస్సాలోని మల్కాన్ గిరి నుంచి నగరానికి ట్రైన్‌లో గంజాయి రవాణా చేస్తున్న సూరజ్ నవనాథ్ యాదవ్ మహారాష్ట్రకు చెందిన యువకుడిని అదుపులోకి తీసుకున్నా రు. అతని వద్ద నుంచి 65 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించారు. ఈ ఆపరే షన్‌లో శేరిలింగంపల్లి ఎక్సైజ్ సీఐ లక్ష్మణ్‌గౌడ్, ఎస్ఐలు శ్రీనివాస్, వీరబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

తాండూర్ కాంగ్రెస్‌లో సీన్ రివర్స్..

ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ కొన్ని స్థానాలను ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ముఖ్యంగా తాండూర్ నియోజకవర్గం ఇందులో మొదటి స్థానంలో ఉంది. ఇక్కడ చాలా మంది టికెట్ ఆశించినప్పటికీ.. సిట్టింగ్ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డికి గట్టి పోటీ ఇవ్వాలని.. ఎన్నికల ముందు పార్టీ మారిన డీసీసీబీ చైర్మెన్ బుయ్యని మనోహర్‌రెడ్డికి కాంగ్రెస్ టికెట్ కేటాయించింది. బీఆర్ఎస్‌లో డీసీసీబీ చైర్మెన్‌గా ఉన్న మనోహర్‌రెడ్డి పరిగి టికెట్ ఆశించా రు. టికెట్ దక్కకపోవడంతో కాంగ్రెస్‌లో చేరారు. కాంగ్రెస్ నుంచి పరిగి టికెట్ అవకాశం లేకపోవడంతో ఆ పార్టీ బుయ్యనికి తాండూర్ టికెట్ కేటాయించింది. అయితే మొదట ఆయన సిట్టింగ్ ఎమ్మెల్యేకు గట్టి పోటీ అనుకున్నారు. కానీ ప్రస్తుత పరిస్థితులను పరిశీలిస్తే.. పోటీ ఇవ్వగలడా అన్న సందేహం నెలకొంది. దీనికి కారణాలు లేకపోలేదు.

సొంత నేతల మధ్య కలహాలు

తాండూర్ స్థానిక నేతల మధ్య కలహాలు తారాస్థాయికి చేరాయి. పాత, కొత్త నేతల మధ్య సయోధ్య కుదరడం లేదు. ఇదిలా ఉంటే సీనియర్లు సైతం పార్టీకి అంటీముట్టనట్టుగా ఉంటున్నారు. అసలు బుయ్యని మనోహర్‌రెడ్డి పార్టీలోకి రావడాన్ని స్థానిక క్యాడర్ మొదట స్వాగతించలేదు. అధిష్టానం జోక్యం చేసుకుని ఈ ప్రాంతంలో ప్రభావితం చేయనున్న సీనియర్ నాయకులు రమేష్ మహారాజు, మాజీ ఎమ్మెల్యే నారాయణ రావు, డాక్టర్ సంపత్ కుమారులతో మాట్లాడి సర్దిచెప్పింది. అభ్యర్థి ఎవరు అనేది కాదు కాంగ్రెస్ గెలుపు ముఖ్యమని క్యాడర్‌ను ఉత్సహ పరిచింది. దాంతో క్యాడర్ కూడా బుయ్యని కోసం పనిచేయాలని భావించింది. కానీ ఇటీవల కాంగ్రెస్ అభ్యర్థి మనోహర్‌రెడ్డి నడవడికలో తేడాలు గమనించిన స్థానిక సీనియర్ నేతలు నొచ్చుకుంటున్నారు. తమకు ప్రాధాన్యత తక్కడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

తెరమీదకు స్థానికేతరుడు అనే అంశం

బుయ్యని మనోహర్‌రెడ్డి పరిగికి చెందిన వ్యక్తి. దాంతో అతను స్థానికేతరుడు అనే అంశం తెరమీదికి వచ్చింది. ఎన్నికల ముందు వచ్చిన వ్యక్తికి ఇక్కడి పరిస్థితులు ఏం తెలుస్తాయి అనే వాదన వినిపిస్తోంది. ఇక్కడి సమస్యలపై ఎలాంటి పట్టు ఉంటుంది. రేపు గెలిచాక వాటిని ఎలా పరిష్కరిస్తారు.. అసలు స్థానికంగా ఉంటాడో లేదో అన్న సందేహాలు ప్రజల్లో ఉత్పన్నం అవుతున్నాయి. ఇదిలా ఉంటే తాండూరు మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ సునీతసంపత్ ప్రభావం తాండూరు టౌన్‌లో ఎక్కువగా ఉంటుంది. వీరిని ఉపయోగించుకోవడంలో మనోహర్‌రెడ్డి నిర్లక్ష్యం వహించడం కూడా పార్టీకి నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని పార్టీ నాయకులు చెబుతున్నారు.

మాజీ ఎమ్మెల్యే నారాయణరావు, సీనియర్ నాయకులు రమేష్ మహారాజులు ప్రభావితం ఉన్న ప్రాంతాలైన తాండూరు, బషీరాబాద్ మండలాలో వారికి బాధ్యతలు అప్పగించకపోవడంతో వారు అసహనం వ్యక్తం చేస్తున్నట్టు సమాచారం. దాంతోపాటు నేతల మధ్య సయోధ్య లేకపోవడం, పాత, కొత్త నేతల మధ్య విభేధాలు, ప్రచారం కూడా తూతూమంత్రంగా సాగడం అన్ని వెరసి తాండూర్‌లో కాంగ్రెస్ గ్రాఫ్ పాతాళానికి పడిపోయిందన్న వాదనలు వినిపిస్తున్నాయి. వీటన్నింటికీ కారణం అభ్యర్థి మనోహర్‌రెడ్డి అనాలోచిత నిర్ణయాలే అని పార్టీ శ్రేణుల్లో చర్చ జరుగుతోంది. ఏదిఏమైనా తాండూ ర్‌లో కాంగ్రెస్ గట్టేక్కడం కష్టమే అన్న భావన ఇటు పార్టీ నాయకు ల్లోను.. అటు ప్రజల్లోనూ బలంగా వినిపిస్తోంది.

కదం తొక్కిన ఎర్రదండు



(మొదటి పేజీ తరువాయి)

మాజీ కార్యదర్శి పి మధు మాట్లాడారు. బీఆర్ఎస్, బీజేపీ పార్టీలో తీరుపై మండిపడ్డారు.

ఉదయం మంచాల మండల కేంద్రంలో ఈ బైక్ ర్యాలీని జాన్ వెస్లీ ప్రారంభించగా మంచాల, జాపాల, ఆరుట్ల, చెన్నారెడ్డిగూడ, బోడకొండ, ఎల్లమ్మతండా, రంగాపూర్, చీదేడ్ గ్రామాలను మీదుగా యాచారం మండలంలోని చింతపట్ల, నల్లవెల్లి, మాల్, కొత్తపల్లి, తక్కల్లపల్లి, మేడిపల్లి, నందివనపర్తి, చింతుల, ధర్మన్నగూడ గ్రామాల్లో పర్యటించింది. ఇబ్రహీంపట్నం మండలంలోని పెద్దతుండ్ల, వెలిమినేడు, కప్పాడు, చర్లపటేల్‌గూడ గ్రామాల్లో పర్యటించి ఇబ్రహీంపట్నంలో ముగించింది. ఈ యాత్ర పొడవున సీపీఐ (ఎం) శ్రేణులకు ఆయా గ్రామాల్లో ప్రజలు ఘన స్వాగతం పలికారు. సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి పి యాదయ్యను గెలిపించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర, జిల్లా నాయకులు పిలుపునిచ్చారు. ప్రజల నుంచి విశేష స్పందన రావడంతో రెటించిన ఉత్సాహంతో సీపీఐ (ఎం) శ్రేణులు బైక్ ర్యాలీ ముందుకే సాగించారు. మునుపెన్నడూ లేని విధంగా సీపీఐ(ఎం) శ్రేణులు బైక్ ర్యాలీలో ఉత్సవపూరితంగా పాల్గొనడంతో ఈ ప్రాంతంలో కమ్యూనిస్టుల్లో త్యాగాలు, పోరాటాలను పార్టీ నాయకులు ఆయా గ్రామాల్లో ప్రజలకు వివరించారు. ఎన్నికల్లో కమ్యూనిస్టు పార్టీలు చేస్తున్న పోటీని ప్రజలు సవాలుగా తీసుకోవాలని కోరారు. డబ్బుకు, భూస్వామ్య వ్యవస్థకు, పేదలకు మధ్య జరుగుతున్న పోరాటంగా ప్రజల భావిస్తున్నారని చెప్పారు. మేడిపల్లి గ్రామంలో మధు మాట్లాడుతూ... ఈ ప్రాంతంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో చేపట్టిన ఉద్యమాలు పేదలకు పట్టెడు అన్నం పెట్టాయన్నారు. దొరలు, పెత్తందారులను గ్రామాల నుంచి తరిమికొట్టామన్నారు. వేలాది ఎకరాల ప్రభుత్వ బంజరు భూములను పేదలకు ఎర్రజెండా నాయకత్వంలోనే పంపిణీ చేశామన్నారు. మేడిపల్లిలో హత్యకు గురైన రోశయ్య త్యాగాలను ముందుకు తీసుకుపోయేందుకు ఈ ప్రాంత కమ్యూనిస్టు శ్రేణులు కృషి చేస్తున్నాయని చెప్పారు. అనేకమంది డబ్బు సంచులతో గ్రామాలకు ఓట్ల కోసం వస్తున్నారని వారిని తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. రోజుకో పార్టీ మార్చుతూ తమ ఆస్తులు పెంచుకోవడానికి వస్తున్నాయని విమర్శించారు. కానీ సీపీఐ(ఎం) మాత్రం ప్రజల పక్షాన నిరంతరం ఉద్యమాలు నిర్వహిస్తూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని వివరించారు. ఎమ్మెల్యే అభ్యర్థి యాదయ్యను గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

ఢిల్లీలో ఉన్న బీజేపీ రాష్ట్రాలను హస్తగతం చేసుకునేందుకు అనేక కుయుక్తులు పన్నుతోందని మండిపడ్డారు. తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల్లో అధికారంలో రావడానికి తెలంగాణలో బీఆర్ఎస్, ఆంధ్రలో జగన్‌తో లోపాయికారి ఒప్పందం చేసుకుందని విమర్శించారు. మునుగోడు ఎన్నికల సందర్భంగా ఓడిపోతామన్న భయంతో వామపక్షాలతో కలిసి పోటీ చేయడం వల్ల కేసీఆర్ బయటపడ్డాడన్నారు. మునుగోడులో బీజేపీకి బ్రేకులు వేసింది కమ్యూనిస్టుల బలమేనని చెప్పారు. అనంతరం వచ్చే ఎన్నికల్లో కమ్యూనిస్టుల తోటే కలిసి పోతానని ఆయా సందర్భాల్లో కేసీఆర్ ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. కానీ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఆయన కూతురు కవితపై లిక్కర్ కేసులో అరెస్టు చేస్తారన్న భయంతోనే బీజేపీకి లొంగిపోయాడన్నారు. ఈ సందర్భంలోనే వామపక్షాలతో తెగ తెంపులు చేసుకున్నారని విమర్శించారు. మరోవైపు కాంగ్రెస్ కూడా ఎన్నికల్లో కలిసి పోయేందుకు తమనే ఆహ్వానించిందన్నారు చివరి వరకు సీట్ల సర్దుబాటులో నాన్చుడు ధోరణి అవలంభించడంతో తాము వేరుగా పోటీ చేయాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. దీనికి కాంగ్రెస్ బాధ్యత వహించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పాలనలో రైతులకు గిట్టుబాటు ధర లేదన్నారు. రెండు కోట్ల ఉద్యోగాలు ఊసే మరిచారని విమర్శించారు. తెలంగాణలో కేసీఆర్ కుటుంబమే బాగుపడుతోందని మండిపడ్డారు. ఈ తరుణంలో కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలను ఇంటికి సాగనంపాలని పిలుపునిచ్చారు. సీపీఐ(ఎం) అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

దున్నేవానికి భూమి కావాలన్న నినాదంతో సాగిన భూ పోరాటాలు బలపడాలంటే భవిష్యత్తులో భూ సమస్యలు పరిష్కారం కావాలన్నా కమ్యూనిస్టులు చట్టసభల్లోకి పోవాల్సిన అవసరం ఉందని ప్రజలకు పిలుపునిచ్చారు. అందుకోసం ఎన్నికల్లో సీపీఐ(ఎం) సుత్తి కోడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు వెంకట రాములు, భూపాల్, జయలక్ష్మి, స్కైలాబ్ బాబు, జిల్లా కార్యదర్శి కాడిగల్ల భాస్కర్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సామెల్, మధుసూదన్‌రెడ్డి, చంద్రమోహన్, కవిత, జగదీష్, జిల్లా కమిటీ సభ్యులు జగన్, అంజయ్య, శ్రీనివాసరెడ్డి, రాంచందర్, గోరింకల నరసింహ, కిషన్, మండల కార్యదర్శులు ఆలంపల్లి నరసింహ, శ్యాంసుందర్, సిహెచ్ జంగయ్య, ఐద్వా జిల్లా కార్యదర్శి సుమలత, అధ్యక్షులు విజయమ్మ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శంకర్, కేవీపీఎస్ అధ్యక్షులు ప్రకాష్ కారత్, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల విధుల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలి

● వికారాబాద్ జిల్లా ఎస్పీ కోటిరెడ్డి

నవతెలంగాణ-తాండూరు

ఎన్నికల విధుల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని వికారాబాద్ జిల్లా ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి అన్నారు. సోమవారం తాండూర్ పట్టణ కేంద్రంలోని డీ ఎస్పీ కార్యాలయం ఆవరణలో తాండూర్ సబ్ డివిజన్ పోలీస్ అధికారులతో జిల్లా ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఎస్పీ మాట్లాడుతూ.. ఎన్నికల విధుల పట్ల ఎవరూ నిర్లక్ష్యం



వహించవద్దన్నారు. తాండూర్ సబ్‌డివిజన్‌లోని పోలింగ్ స్టేషన్‌ల్లో పోలీస్ సిబ్బందికి ఎక్కడెక్కడ విధులు నిర్వహించాలో బందోబస్త్ వివరాలు తెలిపారు. రూట్ మొబైల్ అధికారులు అప్రమతంగా ఉంటూ అందరు అధికారులతో స మన్వయంతో కలసి పని చేయాలనీ, సున్నితమైన, గ్రామాల్లో బందోబస్త్ నిర్వహించే పోలీస్ అధికారులు జాగ్రత్తగా విధులు నిర్వహిస్తూ, సీసీటీవీల పర్యవేక్షణలో పోలింగ్ జరుతున్న విషయాన్నీ ప్రజలకు తెలిపాలన్నారు. ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా చూడలన్నారు. కార్యక్రమంలో డీటీసీ అదనపు ఎస్పీ మురళీధర్, తాండూరు డీఎస్పీ శేఖర్‌గౌడ్, టౌన్ ఇన్‌స్పెక్టర్ రాజేందర్ రెడ్డి, కరణ్ కోట్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రాంబాబు, ఎస్సైలు, పోలీసు సిబ్బంది ఉన్నారు.

కాంగ్రెస్ మేనిఫెస్టో నమ్మితే మోసపోతారు







- కర్నాటకలో కరెంట్ కష్టాలు
- బీఆర్ఎస్ మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి సబితాఇంద్రారెడ్డి

నవతెలంగాణ-కందుకూరు

కాంగ్రెస్ మేనిఫెస్టోను నమ్మితే మోసపోతారనీ, కర్నాటక రాష్ట్రంలో కరెంట్ సరఫరా చేయడంలో విఫలమైన కాంగ్రెస్‌ను నమ్మొద్దనీ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి విద్యా శాఖ మంత్రి పి.సబితాఇంద్రారెడ్డి అన్నారు. పార్టీ టికెట్లను అమ్ముకున్న కాంగ్రెస్ నాయకులు, అధికారంలోకి వస్తే రాష్ట్రాన్నే అమ్ముకుంటారని మంత్రి ఎద్దేవా చేశారు. సోమవారం కందుకూరు మండలం సరస్వతి గూడ, లేమూరు, తిమ్మాపూర్, జబ్బార్ గూడ బేగంపేట్, అగర్మియాగూడా రాచులూరు, బైరాగిగూడ, కొత్తూరు గ్రామాల్లో జరిగిన ఎన్నికల ప్రచార సభలో పాల్గొని మంత్రి మాట్లాడుతూ నిత్యావసర సరుకులు విపరీతంగా పెంచిన బీజేపీ పార్టీ ఏ మొహం పెట్టుకుని నేడు ప్రజల ముందుకు వస్తుందని విమర్శిం చారు. కాంగ్రెస్ పార్టీ, బీజేపీ పార్టీ ఇస్తున్న హామీలను ప్రస్తుతం వారు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నిం చారు. కేవలం అధికారాన్ని పొందాలనే ఆకాంక్షతో అసాధ్యపు హామీలను గుప్పిస్తుందన్నారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాకముందు, ఇప్పుడు పరిస్థితి ఎలా ఉంది అనేది ప్రజలు ఒకసారి ఆలోచించాలని కోరారు. ప్రస్తుతం తెలంగాణలో రూ.2 వేల పింఛన్, రాబోయే రోజుల్లో రూ.5 వేలు ఇవ్వనున్నట్టు తెలిపారు. గతంలో ప్రభుత్వాస్పత్రులు అంటే నేను రాను బిడ్డో సర్కారు దవాఖానకు అనే వారని, నేడు పోదాం పదా సర్కారు దవాఖాన అంటున్నారన్నారు. మోకాలు చిప్ప ఆపరేషన్లు ఉచితంగా ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే చేస్తున్నామని చెప్పారు. రేషన్‌లో సన్నబియ్యం, మహిళల కోసం సౌభాగ్యలక్ష్మి పథకం అమలు చేయబోతున్నామని, రూ. 400లకే గ్యాస్ సిలిండర్, రైతుబీమా లాగా కోటి కుటుంబాలకు రూ.5 లక్షల బీమా అందిస్తామని తెలిపారు. కేసీఆర్ గెలిస్తే అందరం బాగుపడతామన్నారు. కాంగ్రెస్ బీజేపీ పార్టీల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంత్రి కోరారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేసిన విధంగానే, ప్రస్తుతానికి ఈ ఎన్నికల్లో ఇస్తున్న హామీలనీ అమలు చేస్తామని మంత్రి హామీనిచ్చారు. ఈ కార్యక్రమాల్లో జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, మార్కెట్ చైర్మన్ సురసాని సురేందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ శోభా ఈశ్వర్‌గౌడ్, బీఆర్ఎస్ అధ్యక్షులు మన్నే జయేందర్, ఎస్సీ, ఎస్టీ రాష్ట్ర మాజీ సభ్యులు చిలకమర్రి నరసింహ, నాయకులు లక్ష్మి నరసింహ రెడ్డి, మేఘనాథ్ రెడ్డి, విజయేందర్ రెడ్డి, సర్పంచులు గంగాపురం గోపాల్ రెడ్డి, పరంజ్యోతి, రాము, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





బీఆర్ఎస్‌ను ఇంటికి పంపండి

- కాంగ్రెస్ మహేశ్వరం నియోజకవర్గం అభ్యర్థి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డినీ అత్యధిక మెజారిటీతో గెలిపించాలి : కాంగ్రెస్ జడ్పీ మాజీ ఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డి

నవతెలంగాణ-కందుకూరు

బీఆర్ఎస్ పార్టీని ఇంటికి తోలిచ్చి కాంగ్రెస్ మహేశ్వరం నియోజకవర్గం అభ్యర్థి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డినీ అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు జెడ్పీ మాజీ ఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డి అన్నారు. కాంగ్రెస్ మండల అధ్యక్షులు సభావాత్ కృష్ణా నాయక్ ఆధ్వర్యంలో సోమవారం మహమ్మద్‌నగర్ (మఖాన్) భేగరికంచె, పోచమ్మతండా, సార్లరావులపల్లి పోతుబండల గ్రామాల్లో ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం పేదల భూములు గుంజుకొని నట్టేట ముంచారని విమర్శించారు. ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మాట తప్పిన సీఎం కేసీఆర్, సబితమ్మలు ఓటమి పాలవుతారని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో ఆదరణ ఉందన్నారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు అందుగుల సత్యనారాయణ, రాష్ట్ర ప్రచార కమిటీ మెంబెర్ సరికొండ మల్లేష్, ,రంగారెడ్డి జిల్లా జనరల్ సెక్రటరీ భూపాల్‌రెడ్డి, కో-ఆప్షన్ మెంబెర్ సులేమాన్, వర్కింగ్ ప్రెసిడెంట్ రాణా ప్రతాప్‌రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు సరికొండ జగన్, సోషల్ మీడియా అధ్యక్షులు సిద్దేశ్వర్‌గౌడ్, కందుకూరు మండల ప్రచార కమిటీ అధ్యక్షులు ఎగిడి కృష్ణ, మాజీ ఎంపీటీసీ సరికొండ పాండు, సీనియర్ నాయకులు ప్రభాకర్ రెడ్డి, పాండు రంగారెడ్డి, రవీందర్, శ్రీను నాయక్, ఉపసర్పంచ్ గణేష్, సురేందర్, గణేష్ నాయక్, ఎస్సీ సెల్ మైనార్టీ సెల్ అధ్యక్షులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు వివిధ గ్రామాల సీనియర్ నాయకులు కాంగ్రెస్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

తెలంగాణను లూటీ చేసిన బీఆర్ఎస్‌ను ఓడించాలి

- కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం
- కాంగ్రెస్‌లో చేరిన ఆయా పార్టీల నాయకులు
- జాతీయ రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ అధ్యక్షురాలు మీనాక్షి నటరాజన్



నవతెలంగాణ-షాబాద్

తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ కుటుంబం లూటీ చేసి, భ్రష్టు పట్టించారని జాతీయ రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ అధ్యక్షురాలు మీనాక్షి నటరాజన్ అన్నారు. సోమవారం కాంగ్రెస్ చేవెళ్ల నియోజకవర్గ అభ్యర్థి పామెన భీంభరత్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి, కార్యదర్శులు రాంరెడ్డి, పీసరి సురేందర్ రెడ్డి, జాతీయ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సంతోష్‌తో కలిసి షాబాద్ మండలంలోని ఆయా గ్రామాల్లో కలిసి, ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ఇచ్చిన తెలంగాణను కేసీఆర్ ప్రభుత్వం అధికారం అడ్డం పెట్టుకొని ఇష్టానుసారంగా అనేక పథకాల్లో దోపిడీలు చేసిందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో వేలకోట్ల రూపాయలు లూటీ చేశారని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అవలంభించిన ప్రజా వ్యతిరేక విధానాలతో తెలంగాణ ప్రజలు విసుగు చెంది, ఈ ఎన్నికల్లో గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడోయాత్రతో తెలంగాణలో కాంగ్రెస్ బలోపేతానికి ఎంతో దోహద పడిందన్నారు.

కాంగ్రెస్‌లో భారీగా చేరికలు

మాచినపల్లి, అంతిరెడ్డిగూడ గ్రామానికి చెందిన బీఆర్ఎస్‌కు చెందిన నేరెట్ల మహేందర్‌గౌడ్‌తో పాటు సుమారు 200 మంది కార్యకర్తలు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. అలాగే షాబాద్‌కు చెందిన తెలంగాణ ఉద్యమకారులు గౌసియా బేగం, లక్ష్మీలు జాతీయ నాయకుల సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకుని, పార్టీలో చేరారు. పార్టీ చేరిన వారిలో సత్యనారాయణ రెడ్డి, వెంకటయ్య, పర్వ తాలు, అంజయ్య, రాజు, శ్రీనివాస్ గౌడ్, సత్యం, చందన్‌వెళ్లి గ్రామానికి చెందిన భూ నిర్వాసితుల సంఘం నాయకులు శోభావేమారెడ్డిలు కాంగ్రెస్ తీర్థం పుచ్చు కున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కావలి చంద్రశేఖర్, నాయకులు చేవెళ్ల స్వామి, కాజ మియా, రషీద్ పటేల్, నరేందర్ రెడ్డి, పెంటారెడ్డి, తమ్మలి, రవీందర్, జనార్ధన్‌రెడ్డి, ఎంపీటీసీలు కుమ్మరి చెన్నయ్య, మల్లేష్, అశోక్, పొన్న జయమ్మ, వెంకట్‌రెడ్డి, నాయకులు రాహుల్ గుప్తా, యాదయ్య, చెన్నయ్య, రవి నాయక్, నర్సింలు గౌడ్, నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన కుర్మిద్ద సర్పంచ్



నవతెలంగాణ-యాచారం

మండల పరిధిలోని కుర్మిద్ద సర్పంచ్ బందే రాజశేఖర్ రెడ్డి సోమవారం కాంగ్రెస్‌లో చేరారు. ఆయనను కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి పార్టీలోకి ఆహ్వానించి, శాలువా కప్పి సన్మానించారు. ఫార్మాను రద్దు చేయాలంటే కాంగ్రెస్‌ను గెలిపించాలని సర్పంచ్ ప్రజలను కోరారు. ఫార్మాను వ్యతిరేకించే కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలుపుతున్నానని సర్పంచ్ తెలిపారు.

బీఆర్ఎస్‌తోనే చేవెళ్లలో అభివృద్ధి సాధ్యం

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే కాలె యాదయ్య సతీమణీ జయమ్మ





నవతెలంగాణ-శంకర్‌పల్లి

బీఆర్ఎస్‌తోనే చేవెళ్ల అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే కాలె యాదయ్య సతీమణి కాలే జయమ్మ అన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా సోమవారం మున్సిపల్ పరిధిలోని మూడో వార్డు రెండో వార్డు క్రిస్టల్ గార్డెన్ 13వ వార్డెన్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చినప్పటినుండి నియోజకవర్గంలోని అన్ని గ్రామాలు అభివృద్ధి చెందాయన్నారు. చేవెళ్ల ప్రజలు మరొకసారి కాలే యాదయ్యను ఆశీర్వదిస్తే అభివృద్ధి చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్‌కుమార్, జడ్పీటీసీ గోవిందమ్మ గోపాల్ రెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు వాసుదేవ్, కౌన్సిలర్ రాధా బాలకృష్ణ, శ్వేతా పాండురంగారెడ్డి, సంధ్యారాణి అశోక్ కుమార్, చంద్రమౌళి, కో-ఆప్షన్ సభ్యురాలు, మహిళలు, రఘునందన్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

'చేవెళ్లలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం'



నవతెలంగాణ-శంకర్‌పల్లి

చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని ఎన్ఎస్‌యూఐ శంకర్‌పల్లి మండల ఉపాధ్యక్షుడు అస్లాం అన్నారు. శంకర్‌పల్లి మండలంలోని పొద్దుటూరు గ్రామంలో సోమవారం కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలపై ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రజనీ కాంత్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ఎన్ఎస్‌యుఐ నాయకులు కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
రంగారెడ్డి
మంగళవారం | నవంబర్ 21 2023 | www.navatelangana.com

కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ నాయకులు



నవతెలంగాణ-చేవెళ్ల

మండలంలోని బీజేపీ పార్టీకి చెందిన పలువురు కార్యకర్తలు, నేతలు సోమవారం కాంగ్రెస్‌లో చేరారు. చేవెళ్ల మండల పరిధిలోని ముడిమ్యాల్ గ్రామానికి చెందిన బీజేపీ ,ఓబీసీ మండల ప్రధాన కార్యదర్శి గౌడిచేర్ల రమేష్, ముడిమ్యాల్ బీజేపీ గ్రామ కమిటీ ఉపాధ్యక్షులు రామచంద్రయ్య, గౌడిచెర్ల జైపాల్, చాకలి నాని, సూద రాము, కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి భీంభరత్ సమక్షంలో ముడిమ్యాల్ పీఏసీఎస్ చైర్మెన్ గోనే ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పడాల ప్రభాకర్, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు పడాల రాములు, కోరే రాజకుమార్, ఒబిసి సేల్ మండల అధ్యక్షుడు సూర్యాపేట శ్రీనివాస్ గౌడ్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండి వాజిద్, కావలి శ్రీశైలం యాదవ్, జంగారెడ్డి, మాధవరెడ్డి, శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



ఆరు గ్యారంటీ పథకాలపై నమ్మకంతో కాంగ్రెస్‌లో చేరికలు

- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి భీంభరత్

నవతెలంగాణ-చేవెళ్ల

కాంగ్రెస్ అధినేత సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారంటీలపై ప్రజలకు రోజురోజుకూ నమ్మకం ఏర్పడి, అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు ప్రజలు మొగ్గు చూపుతున్నారని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి భీంభరత్ అన్నారు. చేవెళ్ల మండల పరిధిలోని చన్‌వెళ్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు కమ్మరి వెంకటేష్ సోమవారం కాంగ్రెస్ అభ్యర్థి పామెన భీంభరత్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయనకు కాంగ్రెస్ కండువా కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం భీంభరత్ మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి రాగానే పార్టీలో చేరిన వారందరికీ తగిన గుర్తింపు ఉంటుందన్నారు. నవంబర్ 30న తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రజానీకం మొత్తం బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు బుద్ధి చెప్పేందకు సిద్ధంగా ఉండాలన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసే విధంగా మీ అమూల్యమైన ఓటు చెయ్యి గుర్తుకు వేయాలని కోరారు. కాంగ్రెస్ గెలుపుతో ప్రగతికి మలుపు వచ్చే విధంగా మీ ఓటు హక్కులో ఉందన్నారు. డిసెంబర్ 3న ఎన్నికల ఫలితాల్లో అరాచక పాలనకు అంతం పాడుతూ ప్రజల తీర్పు ఉండాలని కోరారు. అనంతరం చన్ వెళ్లి గ్రామ రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులుగా కమ్మరి వెంకటేష్‌ను నియమించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పీఏసీఎస్ చైర్మన్ దేవరవెంకట్‌రెడ్డి, ముడిమ్యల్ పీఏసీఎస్ ప్రతాప్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బండారు ఆగిరెడ్డి, రాములు, పార్టీ మండలాధ్యక్షులు వీరేందర్‌రెడ్డి, చన్‌వెళ్లి ఎంపీటీసీ సభ్యురాలు మమతభూపతిరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ బార్లపల్లి కృష్ణారెడ్డి, జి.ప్రభాకర్‌రెడ్డి, జంగారెడ్డి, పి.దీపక్‌రెడ్డి తదితరులున్నారు.

ఒక్క అవకాశం భీంభరత్‌కు ఇవ్వండి

సర్పంచ్ బండారు శైలజ ఆగిరెడ్డి

నవతెలంగాణ-చేవెళ్ల

ఎమ్మెల్యేగా పామెన భీంభరత్‌కు ఒక్క అవకాశం ఇవ్వాలని చేవెళ్ల గ్రామ సర్పంచ్ బండారు శైలజ ఆగిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్లు దేవర వెంకట్‌రెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి అన్నారు. సోమవారం చేవెళ్ల మండల పరిధిలోని ఇక్కరెడ్డిగూడ, చన్‌వెళ్లి తదితర గ్రామాల్లోని పలు కాలనీలలో ఇంటింటికీ తిరుగుతూ ఆరు గ్యారంటి పథకాలపై అవగాహన కల్పించి, కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పామెన భీంభరత్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పార్టీ కార్యకర్తలు, నాయకులు పని చేయాలన్నారు. చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేసేందుకు ప్రతి కార్యకర్తా కష్టపడి పనిచేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, పార్టీ అధినేత్రి సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో చన్‌వెల్లి ఎంపీటీసీ సభ్యురాలు మమత భూపతిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు, సోమ బలవంత్‌రెడ్డి, పి. రఘురాంరెడ్డి, బి.కార్తీక్ రెడ్డి, ఎస్.ప్రవీణ్‌రెడ్డి, సి.ఇంద్రాసేన రెడ్డి, కోమటి శ్రీనివాస్, కె. శ్రీకాంత్‌రెడ్డి, బి.మహేష్‌రెడ్డి, ఎస్. వినయ్ కుమార్‌రెడ్డి, చిరుమాని మహేందర్‌రెడ్డి, పి.దయాకర్‌రెడ్డి, రాకేష్‌రెడ్డి, టి. రఘు, కురువ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.





దోపిడీ దారులు కావాలా, ప్రజా సేవకుడు కావాలా ప్రజలే తేల్చుకోవాలి







- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ
- సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటేసి, పోరాటాల సారధి పగడాల యాదయ్యను గెలిపించాలి : సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి కాడిగల్ల భాస్కర్
- 30 ఏండ్లుగా ప్రజా సేవా చేస్తున్నా.. అసెంబ్లీకి పంపిస్తే నియోజక వర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తా : సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి పగడాల యాదయ్య
- బైక్ ర్యాలీతో కదం తొక్కిన ఎర్ర సైన్యం
- మంచాల మండలం ఎరుపుమయం..

నవతెలంగాణ-మంచాల

దోపిడీ దారులు కావాలా, ప్రజా సేవకుడు కావాలా ప్రజలే తెల్చుకుని ఓటు వేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్‌వెస్లీ అన్నారు. సోమవారం మండల పరిధిలోని పలు గ్రామాల్లో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ ద్వారా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక వైపు మంచిరెడ్డి కిషన్ రెడ్డి, మరొక వైపు మల్‌రెడ్డి రంగారెడ్డి డబ్బులు సంచులతో, మద్యంతో ఓట్లు కొనాలని చూస్తున్నారనీ, ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ప్రజా సేవ చేసే నాయకుడికే ఓట్లు వేసి, గెలిపించాలని కోరారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి కాడిగల్ల భాస్కర్ మాట్లాడుతూ ఇబ్రహీం పట్నం నియోజకవర్గంలో నాటి సాయుధ రైతాంగ పోరాటం నుంచి నేటి వరకూ ఎర్ర జెండా నీడలో ఒరిగిన అమరుల ఆశయాలను ముందుకు తీసుకపోతు పోరాటాల సారథి ఇబ్రహీంపట్నం ముద్దు బిడ్డ పగడాల యాదయ్యను సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించి అసెంబ్లీకి పంపాలన్నారు. సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి పగడాల యాదయ్య మాట్లాడుతూ గత 30 ఏండ్లుగా మంచాల మండలంలో ఆరుట్ల పీఏసీఎస్ చైర్మెన్‌గా, మంచాల మండల ఎంపీపీగా, జడ్పీటీసీగా మండలం అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. ప్రతి రోజూ ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రజా సమస్యల పరిష్కారానికి అనేక ప్రజా ఉద్యమాలు చేస్తున్నానని , నియోజక వర్గ ప్రజలు ఆశీర్వదించి అసెంబ్లీకి పంపిస్తే ప్రశ్నించే గొంతుకనై ఇబ్రహీంపట్నం నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని హామీనిచ్చారు. నియోజకవర్గ ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా ప్రతి ఒక్కరూ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించి అసెంబ్లీ పంపాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు వెంకట్ రాములు, స్కైలాబ్ బాబు, భూపాల్ మంచాల మండల కార్యదర్శి నాగిల్ల శ్యామ్ సుందర్, ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి చేతాల జంగయ్య, అబ్దుల్లా మేట్ మండల కార్యదర్శి ఈ.నర్సింహ, యాచారం మండల కార్యదర్శి అలం పల్లి నర్సింహ, జిల్లా కమిటీ సభ్యులు, మండల కమిటీ సభ్యులు, శాఖ కార్యదర్శిలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

మరోసారి అభివృద్ధికి ఓటేయండి

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎమ్మెల్యే కాలె యాదయ్య





నవతెలంగాణ-చేవెళ్ల

మరోసారి ఆశీర్వదించండి, అభివృద్ధికి ఓటేయండి అని చేవెళ్ల అసెంబ్లీ నియోజకవర్గం ఎన్నికల ఇన్‌చార్జి పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్య అన్నారు. సోమవారం చేవెళ్ల మండల పరిధిలోని సింగప్పగూడ గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో కార్గీక్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, మాట్లాడుతూ చేవెళ్ల పౌరుశాల గడ్డ అని, ఈ గడ్డపై కాంగ్రెస్, బీజేపీలు గల్లంతు కావడం ఖాయమన్నారు. భారీ మెజార్టీతో మరోసారి యాదన్నను గెలిచుకుందామని చేవెళ్ల ప్రజలకు పిలుపనిచ్చారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్య మాట్లాడుతూ 150 చరిత్ర ఉన్న కాంగ్రెస్ పార్టీ ఇలాంటి వ్యక్తికీ అవకాశం ఇచ్చిందంటే ఎంతకు దిగజిరిందో ప్రజలే గమనించాలన్నారు. ప్రజల కోసం కేసులు ఉంటే ఓకే..కానీ మనుషలను చంపిన కేసులు.. పరారిలో ఉన్న వ్యక్తి పేరుపైన 30 కేసులు ఉన్నాయని ఆ పార్టీల వాళ్లు చెప్పుకోవడం గమనార్హం. మత తత్వల పార్టీలకు అవకాశం ఇవ్వకుండా ఊసరవెల్లి లా పార్టీలు మరే నాయకులకు ఓటు వేస్తే చేవెళ్ల అగమైతదని అన్నారు. చేవెళ్ల నియోజకవర్గంలో బీజేపీ తరపున పోటీ చేస్తున్న అభ్యర్థి పూటకో పార్టీ మారితే, ఇంకా అభివృద్ధి ఎం చేస్తారని విమర్శించారు. మరోసారి తనకు ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే హైదరాబాద్ తరహా చేవెళ్లను అభివృద్ధి చేస్తానని హామీనిచ్చారు. కార్యక్రమంలో చేవెళ్ల ఎంపీపీ విజయలక్ష్మిరమణారెడ్డి, చేవెళ్ల జడ్పీటీసీ సభ్యుడ రాలు మర్పల్లి మాలతి కృష్ణారెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్, వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్, మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు శేరి శివారెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మిట్ట రంగారెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు భీమయ్య, మల్లారెడ్డి, నడిమొళ్ల లావణ్యశంకర్, మోహన్ రెడ్డి, వెంకటేశం గుప్తా, సత్యనారాయణ చారి, మాజీ ఎంపీపీ బాల్ రాజు, మండల ప్రధాన కార్యదర్శి మల్గని నరేందర్ గౌడ్, మైనార్టీ జిల్లా నాయకులు అలీ, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మెన్ బ్యాగరి నర్సింలు, కౌకుంట్ల గ్రామ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు నాగార్జున రెడ్డి, అల్లవాడ గ్రామ వార్డు సభ్యులు నరేందర్ రెడ్డి, డైరెక్టర్లు కృష్ణ, వెంకటేష్, మాజీ డైరక్టర్ ఘనీ, సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి, రమణారెడ్డి, ఎదిరి రాములు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన బీజేపీ నాయకులు

నవతెలంగాణ-చేవెళ్ల

మండలంలోని బీజేపీ పార్టీకి చెందిన పలువురు కార్యకర్తలు, నేతలు సోమవారం కాంగ్రెస్‌లో చేరారు. చేవెళ్ల మండల పరిధిలోని ముడిమ్యాల్ గ్రామానికి చెందిన బీజేపీ , ఓబిసి ప్రధాన కార్యదర్శి గౌడిచేర్ల రమేష్, బీజేపీ ముడిమ్యాల్ గ్రామ కమిటీ ఉపాధ్యక్షులు రామచంద్రయ్య, గౌడిచెర్ల జైపాల్, చాకలినాని, సూదరాము, కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి బీంభరత్ సమక్షంలో ముడిమ్యాల్ పీఏసీఎస్ చైర్మెన్ గోనె ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీలో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పడాల ప్రభాకర్, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు పడాల రాములు, కోరే రాజకుమార్, ఓబీసీ సేల్ మండల అధ్యక్షుడు సూర్యాపేట శ్రీనివాస్‌గౌడ్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండి వాజీద్, కావలి శ్రీశైలం యాదవ్, జంగారెడ్డి, మాధవ రెడ్డి, శంకర్ గౌడ్ పాల్గొన్నారు.





నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వికారాబాద్
మంగళవారం | నవంబర్ 21 2023 | www.navatelangana.com

'బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆనంద్‌ను గెలిపించాలి'



నవతెలంగాణ-బంట్వారం

బీఆర్ఎస్ నియోజకవర్గ అభ్యర్థి మెతుకు ఆనంద్‌ను ప్రజలు తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని సోమ వారం మండల పరిధిలోని నాగారం గ్రామంలో బీఆర్ఎస్ నియోజకవర్గ యువ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీనీ అందించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్ పంపిణీ పక్కాగా నిర్వహించాలి





- జిల్లా ఎన్నికల అధికారి సి.నారాయణరెడ్డి

నవతెలంగాణ-తాండూరు

పోస్టల్ బ్యాలెట్ పంపిణీ కార్యక్రమాన్ని పక్కాగా నిర్వహించాలని వికారాబాద్ జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ నారాయణరెడ్డి అన్నారు. సోమవారం తాండూరు రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో చేపట్టిన పోస్టల్ బ్యాలెట్ పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని సమీక్షించారు. ఆయన మాట్లాడుతూ..జిల్లాలో ఎన్నికల విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి, ఈ జిల్లాకు చెందిన, ఇతర జిల్లాలో పనిచేస్తున్న సిబ్బందికి, అత్యవసర సేవలు అందించే శాఖల సిబ్బందికి, అలాగే 80 ఏండ్లు దాటిన వయోవృద్ధులకు 40 శాతం కన్నా ఎక్కువ అంగవైకల్యం ఉన్న వికలాంగులకు హోమ్ ఓటింగ్ కోసం ఫామ్ 12, ఫామ్ 12డి ద్వారా పోస్టల్ బ్యాలెట్ పంపిణీకి చేపట్టిన పనులను పరిశీలించారు. ఈనెల 21 నుండి 24 వరకు పోస్టల్ బ్యాలెట్‌ల పంపిణీ పూర్తి కావాలని సిబ్బందికి సూచించారు. దాదాపు 7వేల పైచిలుకు పోస్టల్ బ్యాలెట్‌లను అందింస్తామన్నారు. అనంతరం మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ..తాండూరు అసెంబ్లీ నియోజకవర్గం ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించామన్నారు. ఎన్నికలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని 30వ తేదీన నిర్వహించు పోలింగ్ ప్రక్రియ ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు కొనసాగుతుందన్నారు. మొత్తం 1133 కేంద్రాల్లో పోలింగ్ నిర్వహిస్తున్నామని అన్ని పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన సదుపాయాలన్నీ కల్పిస్తామన్నారు. ఓటర్లందరికి ఇప్పటి వరకు 50 శాతం ఓటర్ స్లిప్పులు అందించామని మిగిలిన స్లిప్పులన్నీ 3 రోజుల్లో అందింస్తామని సూచించారు. దీనితో పాటు సి-విజిల్‌కు సంబంధించిన పాంప్లెట్లు, ఓటర్ గైడెన్స్ అందిస్తామన్నారు. ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎలాంటి ప్రలోభాలకూ లొంగకూడదని సూచించారు. ఈ రోజు నుండి ఎన్నికల సిబ్బందికి రెండో విడత శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. పొలిటికల్ పార్టీలు, పోటీలో ఉన్న అభ్యర్థులు సహకరించడం జరుగుతుందన్నారు. నిబంధనల మేరకు ప్రచార కార్యక్రమాలను 24 గంటల ముందు ముగుస్తుందని, అందరి సహకారంతో స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహింస్తామని తెలిపారు. సి-విజిల్ ద్వారా వచ్చే ఫిర్యాదులను 100 నిమిషాల్లో పరిష్కరిస్తామని పోటీలో ఉన్న అభ్యర్థులు చేస్తున్న ఖర్చులపై నిఘా ఉంచామని తెలిపారు. కార్యక్రమంలో వ్యయ పరిశీలకులు రత్నాకర్ కాలు, తాండూర్ రిటర్నింగ్ అధికారి శ్రీనివాసరావు, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి అనిల్ కుమార్, తహసీల్దార్ వెంకటస్వామి, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తా







- తాండూరు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రోహిత్ రెడ్డి

నవతెలంగాణ-తాండూర్ రూరల్

కారు గుర్తుకు ఓటేసి మరో మారు ఆశీర్వదిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రోహిత్ రెడ్డి అన్నారు. సోమవారం తాండూరు మండలం నారాయణపూర్, గోనూర్, వీరుశెట్టిపల్లి, బిజ్వార్, ఖాంజాపూర్, అంతారం, అంతారం తండా. చెంగేస్‌పూర్, ఎల్మకన్న, గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే అభ్యర్థి రోహిత్ రెడ్డి మాట్లాడుతూ...మరో మారు కారు గుర్తుకు ఓ టు వేసి ఆశీర్వదిస్తే తాండూరు అభివృద్ధిని చేసి చూపిస్తానన్నారు. 2 ఏండ్లలోనే తాండూరు అభివృ ద్ధికి రూ.16 వేల 84 లక్షల కోట్లు మంజూరు చేయించామన్నారు. తెలంగాణ అభివృద్ధి సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమవుతుందన్నారు. ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటేసి 'నన్ను ఆశీర్వదించినట్లయితే సీఎం కేసీఆర్ సీఎం అవుతారని' అన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ మంజుల వెంకటేశం, వాయిస్ ఎంపీపీ స్వరూప వెంకట్ రామ్ రెడ్డి, సర్పంచులు చంద్రప్ప, గోవింద్, నాగప్ప, నరేందర్ రెడ్డి, లలిత, సావిత్రిబాయి, రామమ్మ నాగమణి, రైతుబంధు మండల కోఆర్డినేటర్ రామలింగారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఉమాశంకర్, మండల ప్రధాన కార్యదర్శి రాకేష్‌గౌడ్, చెంగేస్పూర్ హనుమాన్ దేవాలయ చైర్మన్ ప్రశాంత్ గౌడ్, గౌతపూర్ సర్పంచ్ రాజప్ప గౌడ్, సర్పంచ్ల సంఘం మండలాధ్యక్షులు.రాములు, వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మీ ఆశీర్వాదమే రోహిత్ రెడ్డి గెలుపునకు పునాది

- ఎమ్మెల్యే పైలెట్ సతీమణి ఆర్తి రెడ్డి





నవతెలంగాణ-తాండూరు

మీ ఆశీర్వాదంతోనే ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి మరో సారి భారీ మెజారిటీతో గెలుపొందించాలని ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి సతీమణి ఆర్తిరెడ్డి అన్నారు. సోమవారం తాండూరు మున్సిపల్ పరిధిలోని 6వ వార్డులో ఆమె ఇంటింటా బీఆర్ఎస్ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ..కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మి ఆగం కావ్వొదన్నారు. తాండూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన ఈ ప్రాంత బిడ్డ రోహిత్ రెడ్డికి మద్దతుగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ స్వప్న పరిమల్, మున్సిపల్ కౌన్సిలర్ విజయ దేవిరంగారావు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం



- ఎంపీటీసీ బందయ్య

నవతెలంగాణ-కోట్‌పల్లి

బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని జిన్నారం ఎంపీటీసీ బందయ్య అన్నారు. సోమవారం మండల పరిధిలోని జిన్నారం గ్రామంలో బీఆర్ఎస్ తరపున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వికారాబాద్ ఎమ్మెల్యే బీఆర్ఎస్ అభ్యర్థి మెతుకు ఆనందు గెలుపు కోసం ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వ హిస్తు ఆయన చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. ఉపసర్పంచ్ మైబల్లి, నాయకులు వీరేశం, గోపాల్, నర్సింలు, ఉసెన్, రమేష్, తదితరులున్నారు.

సీఈఐఆర్ యాప్‌తో దొంగిలించిన ఫోన్ల రికవరీ

- చంగముల్ ఎస్సై గిరి



నవతెలంగాణ-పూడూర్

సీఈఐఆర్ యాప్‌తో దొంగిలించిన ఫోన్ల రికవరీ చేయడం జరుగుతుందని జనగామలు ఎస్సైగిరి అన్నారు. స్మార్ట్‌ఫోన్లు ఉన్న వారు ఫోన్లను జాగ్రత్తగా ఉంచుకోవాలన్నారు. అనుకోని పరిస్థితుల్లో ఫోన్లో ఎవరైనా దొంగిలించబడిన వారి ఫోన్ ఈఎంఐ నెంబర్‌తో సహా ఫోన్ కొన్న బిల్లును భద్రంగా ఉంచుకోవాల న్నారు. వారం రోజుల క్రితం పూడూరు మండల కేంద్రంలో అంగన్‌వాడీ టీచర్ వనజ వద్ద అంగన్‌వాడీ సెంటర్ నుండి గుర్తుతెలియని ఎత్తులు దొంగలించగా వారి ఈఎంఐ ద్వారా ఫోన్ ఎక్కడుందో కనుకున్నారని తెలిపారు.

ఆనంద్ గెలుపే ధ్యేయంగా కార్యకర్తలు పని చేయాలి



- ఎంపీ డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి

నవతెలంగాణ-బంట్వారం

చేవెళ్ల ఎంపీ డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి సోమవారం మండల కేంద్రంలోని పంక్షన్ హాల్లో బీఆర్ఎస్ మండల నాయకుల సమావేశంలో పార్టీ అంశాలపై చర్చించారు. నియోజకవర్గ అభ్యర్థి ఆనంద్ గెలుపునకు ప్రతి ఒక్కరూ సైనికుడిలా పని చేయాలని మెతుకు ఆనంద్‌ను భారీ మెజార్టీతో గెలుపించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మర్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దుర్గం చెరువు మల్లేశం, మండలాధ్యక్షులు రాములు యాదవ్, రైతుబంధు మండలాధ్యక్షులు ఖాజాపాష, రొంపల్లీ ఎంపీటీసీ శ్రీకాంత్ రెడ్డి, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి అల్లపురం శ్రీనివాస్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వృద్ధుల పోలింగ్ కోసం ఇంటి వద్దకే అధికారులు

● వికారాబాద్ రిటర్నింగ్ అధికారి రాహుల్ శర్మ



నవతెలంగాణ-వికారాబాద్ ప్రతినిధి

ఫామ్-12 డి ద్వారా పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకున్న 80 ఏండ్లు వయోవృద్ధులు, 40 శాతం కన్నా ఎక్కువ గల వికలాంగులు తమ ఓటు హక్కును ఈనెల 23వ తేదీన ఉదయం 10 నుండి సాయంత్రం 5 గంటల వరకు వారి ఇంటి వద్దకే వచ్చి పోలింగ్ అధికారులు బ్యాలెట్ పత్రాలను అందజేస్తారని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వికారాబాద్ రిటర్నింగ్ అధికారి రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం ఆయన మాటాల్లడుతూ అత్యవసర సేవలు అందించే ప్రభుత్వ ఉద్యోగులు కూడా పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును ఈనెల 24వ తేదీ నుండి 26వ తేదీ వరకు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు వికారాబాద్ రిటర్నింగ్ అధికారి కార్యాలయం నందు ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్‌లో వినియోగించుకోవాలని అన్నారు. పోలింగ్ విధులు నిర్వహిస్తున్న పోలింగ్ అధికారులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలుర) వికారాబాద్ నందు ఏర్పాటు చేసిన ఫెలిసిటేషన్ సెంటర్ లో ఈనెల 21వ తేదీ నుండి 24వ తేదీ వరకు ఉదయం 9:30 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు వినియోగించుకోవాలన్నారు. అదేవిధంగా ఎన్నికల విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులు తమ ఓటు హక్కును ఈనెల 27 నుండి 29వ తేదీలలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.

అభివృద్ధిని చూసి ఓటు వేయండి



● బీఆర్ఎస్ మండలాధ్యక్షులు కోహిర్ శ్రీనివాస్

నవతెలంగాణ-పెద్దేముల్

ఓటు వేసి వాళ్ళు గర్వపడేలా అభివృద్ధి చేసిన వ్యక్తికి ఓటు వేయాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షులు కోహిర్ శ్రీనివాస్ స్పష్టం చేశారు. సోమవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు డివై ప్రసాద్ ఆధ్వ ర్యంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ నేతలు కారు గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మండలాధ్యక్షులు కోహిర్ శ్రీనివాస్ మాట్లాడుతూ...అన్ని వర్గాలకు వసతుల కల్పన లక్ష్యంగా బీఆర్ఎస్ పాలన కొనసాగుతుందని, మరోసారి ఎమ్మెల్యే రోహిత్ రెడ్డికి ఓటు వేసి ఆశీర్వదిస్తే, అభివృద్ధి తీర్చిదిద్దామన్నారు. కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ డివై.నర్సింలు, మాజీ సర్పంచ్ కిషన్ రావు, మండల ప్రధాన కార్యదర్శి రంగయ్య, గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి మామిళ్ల వెంకటయ్య, పార్టీ సీనియర్ నేతలు పర్యాద రవికాంత్, ఉపేందర్, చందర్ నాయక్, కొండూరు మాణిక్యం, సత్తార్‌ఖాన్, రవీందర్, సిహెచ్ శ్రీనివాస్, వెంకట్, నరసింహులు గౌడ్, విఠల్, రాము, మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

'పైలెట్' నే గెలిపించుకుందాం



● సర్పంచ్ శోభా రాణి రాములు

నవతెలంగాణ-కోట్‌పల్లి

అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే రోహిత్ రెడ్డినే మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించుకుందామని సర్పంచ్ శోభా రాణి రాములు అన్నారు. సోమవారం మండల పరిధిలోని ఒగులాపూర్ గ్రామంలో సర్పంచ్ ఆధ్వర్యంలో గడపగడపకు తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా తాండూరు నియోజకవర్గం అభివృద్ధి చెందిందని మరింత అబివృద్ధి చెందేందుకు మరోసారి బీఆర్ఎస్ అభ్యర్థి రోహిత్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుందామన్నారు. కార్యక్రమంలో నాయకులు రాజు, బక్కరెడ్డి, రాములు, బీమురెడ్డి, నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఒత్తిళ్లకు గురికాకుండా విధులు నిర్వహించాలి

● జిల్లా ఎన్నికల అధికారి సి. నారాయణ రెడ్డి



నవతెలంగాణ-వికారాబాద్ ప్రతినిధి

ఎలాంటి ఒత్తిడికి లోనూ కాకుండా ప్రశాంతంగా కౌంటింగ్ విధులు నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి సి. నారాయణ రెడ్డి అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో కౌంటింగ్ సూపర్వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లకు వారి విధులపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికలలో ముఖ్యమైన ఘట్టం కౌంటింగ్ అన్నారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా కౌంటింగ్ వీధులు నిర్వహించాలని సూచించారు. కౌంటింగ్‌కు కేటాయించిన సిబ్బంది అందరూ పూర్తి అవగాహనతో పాటు సమయస్ఫూర్తి కలిగి ఉండాలన్నారు. కౌంటింగ్‌లో భాగంగా ముందుగా పోస్టల్ బ్యాలెట్‌ను లెక్కించాలన్నారు. ఎన్నికల పరిశీలకుల ఆధ్వర్యంలో ఓట్ల లెక్కింపు నిర్వహిస్తారని తెలిపారు. కౌంటింగ్ కేంద్రాన్ని పరిగి మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలకు సంబంధించిన కౌంటింగ్ కేంద్రాలను అక్కడే ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఓట్ల లెక్కింపులో భాగంగా సిబ్బంది అందరికీ ఓటింగ్ యంత్రాలపై పూర్తి అవగాహన ఉండాలన్నారు. రాండమైజేషన్ తర్వాత కౌంటింగ్ సెంటర్లను కేటాయిస్తామన్నారు. కేటాయించిన కౌంటింగ్ సెంటర్‌కు సిబ్బంది అందరూ సకాలంలో హాజరుకావాలని, దూర ప్రాంతాల నుంచి వచ్చేవారు ఒకరోజు ముందుగానే చేరుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి చక్రపాణి, డీపీఓ తరుణ్‌కుమార్, భూగర్భ జల వనరుల శాఖ అధికారిని దీపారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మాయ మాటలు నమ్మి మోసపోవద్దు







● ప్రభుత్వ పథకాలు అందాలంటే కారు గుర్తుకే ఓటు వేయాలి

● వికారాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి మెతుకు ఆనంద్

నవతెలంగాణ-మర్పల్లి

ఎన్నికల సమయంలో వచ్చి మాయ మాటలు చెప్పే నాయకులను ప్రజలు నమ్మకుండా పనిచేసేవారిని గుర్తించి ఓటు వేయాలని వికారాబాద్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ అన్నారు. సోమవారం మండలంలోని కొంషేట్ పల్లి, మొగిలిగుండ్ల, పట్లూర్, ఘనపూర్ గ్రామాల్లో జరిగిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికలవేళ ఆయా పార్టీల రాజకీయ నాయకులు ప్రజల ముందుకు వచ్చి మాయ మాటలు చెప్పి ఓట్లు దండుకొని వెళతారే తప్ప పనులు చేయరని ఆయన ఆరోపించారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చాకే రాష్ట్రంలోని పల్లెల్లో అభివృద్ధి ప్రారంభమై ప్రజల సంక్షేమం మొదలైందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పథకం అందని ఇల్లు లేదన్నారు. గత ప్రభుత్వాలు ప్రజల గ్రామాల అభివృద్ధిని మరిచి వారి సొంత సంపాదనకు పాటుపడ్డారని విమర్శించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా సీఎం కేసీఆర్ కుల, మతాలకు అతీతంగా అన్ని వర్గాల అభివృద్ధే లక్ష్యంగా పథకాలను అందిస్తున్నారన్నారు. బీజేపీ, కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మకూడదన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి మరోసారి కేసీఆర్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. ఆయా గ్రామాల్లో అంబేద్కర్, ఛత్రపతి శివాజీ, బసవేశ్వర, తెలుగు తల్లి విగ్రహాలకు ఆయన పూల మాలలు వేశారు. కార్యక్రమంలో సర్పంచులు ఇందిరా అశోక్, కల్పనా శంకర్, జడ్పీటీసీ మధుకర్, వైస్ ఎంపీపీ మోహన్ రెడ్డి, మండలాధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, రైతుబంధు అధ్యక్షుడు నాయబ్ గౌడ్, సర్పంచుల



సంఘం మండలాధ్యక్షుడు శ్రీనివాస్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు మల్లేశం, డైరెక్టర్లు యాదయ్య, గౌస్, పట్టణాధ్యక్షుడు గఫార్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు షఫీ, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు మాజీ వైస్ ఎంపీపీ అంజయ్య గౌడ్, నాయకులు గోపాల్ రెడ్డి, బట్టు రమేష్, యాదవ రెడ్డి, అశోక్, మోహన్, రాచన్న, వికాస్ కుమార్, తదితరులున్నారు.

మతోన్మాద శక్తులను తరిమికొట్టండి!



● ప్రజాస్వామ్య ,లౌకిక, సామాజిక , పార్టీలను బలపరచండి

● విలేకరుల సమావేశంలో జిల్లా సీపీఐ(ఎం) నాయకులు కె. శ్రీనివాస్, యు.బుగ్గప్ప

నవతెలంగాణ-యాలాల

మతోన్మాద పార్టీలను తరిమికొట్టి ప్రజాస్వామ్య లౌకిక సామాజిక పార్టీలను బలపర్చవలసిన అవసరం ఉందని జిల్లా సీపీఐ(ఎం) నాయకులు కె. శ్రీనివాస్, యు.బుగ్గప్ప అన్నారు. మండల కేంద్రంలో సోమవారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. అదేవిధంగా ఎన్నికలలో పోటీ చేస్తున్న వారందరూ కార్మికుల సమస్యలను పరిష్కరించే విధంగా కార్మికుల పక్షాన నిలబడే విధంగా మాత్రమే బలపరచవలసిన అవసరం ఉందన్నారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా తమ సమస్యల పరిష్కారం కోసం అనేక సందర్భాల్లో ఆందోళన పోరాటాలు నిర్వహించడం జరిగిందని గుర్తు చేశారు. కాబట్టి అలాంటి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ ఉద్యోగ గుర్తింపు, ఉద్యోగ భద్రత, తదితర సమస్యల మీద పోటీ చేస్తున్న అభ్యర్థులు మాట్లాడవలసిన అవసరం తప్పనిసరిగా ఉందన్నారు. ఎన్నికల అనంతరం ప్రజలకు కార్మికులకు అమలు చేయకుంటే ఉద్యోగ, కార్మిక, ప్రజా పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉప్పలి మల్కయ్య, రమేష్, రాములు, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆనంద్ ఘనపూర్‌లో ప్రచారం



నవతెలంగాణ-మర్పల్లి

మండలంలోని ఘనపూర్ గ్రామంలో సోమవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా తెలుగు తల్లి విగ్రహానికి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆనంద్ పూలమాల వేశారు.

ప్రజల సంక్షేమమే బీఆర్ఎస్ లక్ష్యం



- షాద్‌నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి అంజయ్య యాదవ్

నవతెలంగాణ-షాద్‌నగర్

ప్రజల సంక్షేమమే బీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని,తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రదాత సీఎం కేసీఆర్ అని షాద్‌నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి అంజయ్య యాదవ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం నందిగామ మండల పరిధిలోని అప్పారెడ్డిగూడ, వీర్లపల్లి, మొదళ్లగూడెం, మామిడిపల్లి గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ మాట్లాడుతూ 65 ఏండ్ల కాలంలో తెలంగాణ ఎలాంటి అభివృద్ధి సాధించలేదని, గత పది సంవత్సరాలలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే రాష్ట్రం అభివృద్ధికి దూరం అవుతుందని తెలిపారు. మరొక్కసారి అవకాశం ఇవ్వడం వలన మరింత అభివృద్ధి జరుగుతుందని వివరించారు. అందుకే బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మాజీ జడ్పీ చైర్మన్ నవీన్ రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎమ్మె సత్యనారాయణ, మాజీ పీఏసీఎస్ చైర్మన్ మామిళ్లవిఠల్ తదితరులు పాల్గొన్నారు.



మళ్లీ కేసీఆరే సీఎం కావాలి



- ఇ.పట్నం ఎమ్మెల్యే కిషన్ రెడ్డి కూతురు సీతల్ రెడ్డి
- కప్పాడులో ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ కేసీఆరే సీఎం కావాలని బీఆర్ఎస్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కూతురు మంచిరెడ్డి సీతల్ రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని కప్పపహాడ్‌లో మంచిరెడ్డి కిషన్ రెడ్డి ని గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఏ గ్రామంలో చూసినా సంక్షేమంతో పాటు కోట్ల నిధులతో అభివృద్ధి జరిగిందని తెలిపారు. మన ఊరు మన బడి వల్ల పాఠశాలలు, సీసీ రోడ్లు, డ్రయినేజీలు నిర్మించారన్నారు. మండల అధ్యక్షులు చిలకల బుగ్గ రాములు, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం బీఆర్ఎస్వీ అధ్యక్షులు జగదీశ్వర్ మాట్లాడుతూ మళ్లీ కేసీఆరే సీఎంగా కావాలన్నారు. మంచిరెడ్డి గెలుపుతోనే అభివృద్ధి, సంక్షేమ పథకాలు మరింత కొనసాగుతాయన్నారు. కార్యక్రమంలో నాయకులు ఉడుతల జలంధర్ గౌడ్, గ్రామ సర్పంచ్ సామల హశమ్మ ఎంపీటీసీ మండల కన్వీనర్ ఏనుగు భారత్ రెడ్డి, మునీర్, నాయకులు సామల శ్రీనివాసరెడ్డి, నీట్టు వీరయ్య, బూడిద మల్లరెడ్డి, దేవదాసు, శంకర్, శివ, నిట్టు మహేష్, బూడిద బల్ రెడ్డి, బుట్టి శ్రీనివాస్,నీలంమా మమ్మత,పోషయ్య, నిట్టు మధు, చంటి పాల్గొన్నారు.

ప్రకాష్‌గౌడ్‌ను మరోసారి గెలిపించాలి







- గండిపేట్ మండలాధ్యక్షులు రామేశ్వరం నర్సింహా
- నార్సింగి కార్యకర్తల సమావేశం

నవతెలంగాణ-గండిపేట్

రాజేంద్రనగర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి టి.ప్రకాష్ గౌడ్‌ను మరోసారి గెలిపించేందుకు కృషి చేయాలని ఆ పార్టీ మండలాధ్యక్షులు రామేశ్వరం నర్సింహా తెలిపారు. సోమవారం నార్సింగి మున్సిపాలిటీలో బూత్ లేవల్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజేంద్రనగర్‌లో బీఆర్ఎస్ గెలిపించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. ప్రభుత్వ చేపట్టిన పథకాలు, పనులను ప్రజలకు వివరించాలని సూచించారు. ఇప్పుడు ప్రవేశపెట్టిన పథకాలను సైతం ప్రజలకు వివరించాలని తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఛైర్మెన్ వెంకటేష్‌యాదవ్, బీఆర్ఎస్ కౌన్సిలర్లు, శివారెడ్డి, పత్తి శ్రీకాంత్‌రావ్, పత్తి ప్రవీణ్‌కుమార్, ఉపాధ్యక్షులు పత్తి రాజు, కమలపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి, మండల మహిళాధ్యక్షురాలు పత్తి శోభరాణి, మున్సిపల్ అధ్యక్షురాలు ప్రియదర్శిని, మహిళలు జయమ్మ, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ గెలుపు ఖాయం



- కాంగ్రెస్ అభ్యర్థిని ఓడించాలి
- నేక్నాంపూర్‌లో ప్రకాష్ గౌడ్ రోడ్ షో

నవతెలంగాణ-గండిపేట్

అబద్దాలు ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థిని చిత్తుగా ఓడించాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. సోమవారం మణికొండ మున్సిపాలిటీలోని నేక్నాంపూర్, అల్కాపూర్ టౌన్ షిప్పుల్లో కార్యకర్తలతో కలిసి రోడ్డు షోలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మణికొండ మున్సిపాలిటీని బీఆర్ఎస్ హయంలోనే అభివృద్ధి చేసినట్టు తెలిపారు. కానీ కాంగ్రెస్ నాయకులే అభివృద్ధి చేసినట్టు చెప్పుకోవడం సిగ్గుచేట్టాన్నారు. అభివృద్ధి చేస్తున్న బీఆర్ఎస్‌ను మరోసారి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తలారి మల్లేష్, రామకృష్ణారెడ్డి, శ్రీరాములు, మైనార్టీ మండలాధ్యక్షులు బషీర్‌బాయ్, జయరాజు, నిలేష్ ప్రసాద్ దూబె, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





నార్సింగిలో పోలింగ్ కేంద్రాల పరిశీలన

- అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి
- నోడల్ అధికారుల సమక్షంలో పర్యటన
- ఎన్నికల అధికారి టైటూ లంగ్ పమోయా

నవతెలంగాణ-గండిపేట్

ఈ నెల 30 నిర్వహించే ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించాలని గండిపేట్ ఎన్నికల అధికారి ఐఎఎస్ టైటూ లంగ్ పమోయా అన్నారు. సోమవారం నార్సింగి మున్సిపాలిటీలోని పోలింగ్ కేంద్రాలను నార్సింగి ఎన్నికల నోడల్ ఆఫీసర్ సురేందర్‌రెడ్డితో కలిసి నార్సింగి పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలింగ్‌లో ఓటు నమోదు శాతాన్ని పెంచేందుకు కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ కేంద్రంలో అన్ని వసతులను ఏర్పాటు చేయాలని కోరారు. ఎలాంటి ఇబ్బందులు రాకుండ ఎన్నికల అధికారులు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండాలన్నారు. కార్యక్రమంలో నార్సింగి పాఠశాల హెడ్‌మాస్టర్ విజయ్‌కుమార్, డీఇ నర్సింహారాజు, ఎన్నికల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఇంటి నుంచే వృద్ధులు, వికలాంగులు ఓటు వేయాలి

నోడల్ అధికారి శరత్ చంద్ర

నవతెలంగాణ-గండిపేట్

ఇంట్లో ఉండే వికలాంగులు, వృద్ధులు ఓటు వేసే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నోడల్ అధికారి బి. శరత్‌చంద్ర అన్నారు. సోమవారం బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్‌లో ఇంటి నుంచే ఓటు వేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. పోలింగ్ కేంద్రానికి రాలేని వారికి ఈ అవకాశం కల్పిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని చేసేందుకు రెండు టీంలను ఏర్పాటు చేసి వికలాంగులు, వృద్ధులను గుర్తించి ఓటు వేసేందుకు ఎన్నికల అధికారులు కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బండ్లగూడ ఎన్నికల అధికారులు, సిబ్బంది, సూపర్‌వైజర్లు, బిల్ కలెక్టర్లు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ ప్రచారంలో మహిళలు

నవతెలంగాణ-గండిపేట్

నాలుగో సారి తిరిగి బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ గెలుపు కోసం మహిళలు పెద్ద ఎత్తున్న ప్రచారం నిర్వహించారు. సోమవారం నార్సింగి మున్సిపాలిటీలోని గౌలిదొడ్డి గ్రామం వివేకనందనగర్ కాలనీలో ఛైర్‌పర్సన్ దార్గుపల్లి రేఖాయాదగిరి, మాజీ సర్పంచ్ గొల్ల స్వరూపనాగేష్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రకాష్‌గౌడ్‌ను గెలిపించాలని వివరించారు. కార్యక్రమంల్లో నాయకులు నాగేష్‌యాదవ్, యాదగిరి, మహిళలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



మైనార్టీలంతా బీఆర్ఎస్ వైపే

- లక్ష మెజార్టీతో ప్రకాష్‌గౌడ్‌ను గెలిపించాలి
- హోం మంత్రి మహమ్మద్ అలీ

నవతెలంగాణ-రాజేంద్రనగర్



రాజేంద్రనగర్ నియోజకవర్గంలో మైనార్టీలంతా బీఆర్ఎస్ పార్టీ వైపే ఉన్నారని, ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ లక్ష మెజార్టీతో గెలవడం ఖాయమని హెూం మంత్రి మహమూద్ అలీ అన్నారు. సులేమా న్‌నగర్ డివిజన్‌లో మైనార్టీల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తో కలిసి మహమ్మద్ అలీ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మైనార్టీల కోసం సీఎం కేసీఆర్ ప్రత్యేక పథకాలను ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. మై నార్టీల కోసం షాదీ ముబారక్ పథకం ఎంతో మంది పేద ముస్లింలకు ఒక వరంల మారిందని అన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మైనారి టీలకు ఎల్లప్పుడూ అండగా అన్నారు. అందుకే ఆయనను వరుసగా మూడుసార్లు గెలి పించారని నాలుగో సారి గెలిపించడానికి మైనార్టీలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. మైనార్టీ కార్పొరేషన్ ద్వారా నిరుద్యోగ యువకులకు రుణాలు అందజేసి స్వయం ఉపాధి కల్పన చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ మాట్లాడుతూ రాజేంద్రనగర్ నియోజకవర్గంలో మైనార్టీ బస్తీలలో తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత అనేక సమస్యల ను పరిష్కరించామని తెలిపారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన షాదీ ముబారక్ పథకాన్ని నియోజకవర్గం లో ప్రతీ ఒక్క లబ్దిదారునికి అందజేశామని చెప్పారు. రాష్ట్రంలో మైనార్టీ సంక్షేమం సీఎం కేసీఆర్ తోనే సాధ్యమని మరోసారి సీఎం కేసీఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు ముఖీచాంద్, మొహమ్మద్ గౌస్, నయన్, తదితరులు పాల్గొన్నారు.

శంషాబాద్ గర్ల్స్ హై స్కూల్‌లో ఇన్నోవేషన్ మేకర్ స్పేస్ ల్యాబ్ ఏర్పాటు





- విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మక శక్తులను వెలికి తీయడమే లక్ష్యం
- లెర్నింగ్ లింక్స్ ఫౌండేషన్ ప్రతినిధి చక్రవర్తి

నవతెలంగాణ-శంషాబాద్



విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మక శక్తులను, నైపుణ్యాలను వెలికి తీసి భవిష్యత్తులో నూతన ఆవిష్కరణలు చేసే విధంగా తీర్చిదిద్దడం లెర్నింగ్ లింక్స్ ఫౌండేషన్ హెచ్డిఎఫ్సి క్రెడిలా ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ లక్ష్యమని ఆ సంస్థ ప్రతినిధి చక్రవర్తి అన్నారు. సోమవారం శంషాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత (బాలికల) పాఠశాలలో సంస్థ సహకారంతో ఇన్నోవేషన్ మేకర్ స్పేస్ ల్యాబ్ ఏర్పాటు చేశారు. ప్రదర్శించిన స్టెమ్ ఫెయిర్‌లో స్మార్ట్ డస్ట్ బిన్, ఆటోమేటిక్ వాటర్ ప్లాంట్, ప్లాంట్ గార్డ్ విద్యార్థులు స్టెమ్ ఫెయిర్ లో ప్రాజెక్ట్‌ని ప్రదర్శించారు. ఉత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు బహుమతుల తోపాటు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇన్నోవేషన్ మేకర్స్ స్పేస్ ల్యాబ్ ద్వారా విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకత శక్తిని, నూతన ఆవిష్కరణల వైపు తీసుకు వెళ్లడం కోసం ఏర్పాటు చేశామన్నారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన ల్యాబ్ ద్వారా విద్యార్థులు తమ చుట్టూ ఉన్న సమస్యలకు ఎలక్ట్రానిక్స్ ఉపకరణాలు ఉపయోగించి పరిష్కారం కనుగొనే విధంగా రూపకల్పన చేశామన్నారు. విద్యార్థుల్లో ఆలోచనలను ఉత్తేజప రుస్తూ భవిష్యత్తులో కొత్త కొత్త ఆవిష్కరణలు చేసేందుకు ల్యాబ్ ఎంతగానో ఉపయోగప డుతుందన్నారు. నేడు చదువుతున్న విద్యార్థులకు సమాజం పట్ల అవగాహనతో పాటు శాస్త్ర సాంకేతిక రంగంలో వస్తున్న విప్లవాత్మక మార్పులను అర్థం చేసుకుంటూ అందులో వారి భాగస్వామ్యాన్ని కల్పిం చడమే ప్రధాన ఉద్దేశం అన్నారు. విద్యార్థులు చక్కగా చదువుకుంటూ ల్యాబ్ ను సద్వినియోగం చేసుకో వాలని అన్నారు. ప్రతీ విద్యార్థి అంకితభావం, క్రమశిక్షణ పట్టుదలతో ఉన్నత శిఖరాలు అందు కోవాలని పిలుపునిచ్చారు. గర్ల్స్ హై స్కూల్‌లో చదువుతున్న విద్యార్థులు చక్కని క్రమశిక్షణతో విద్యను అభ్యసించడం అభినందనీయమని అన్నారు. పాఠశాల అభివృద్ధికి మరింత సహకారమందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపా ధ్యాయురాలు ఎస్. సువర్ణ, ఉపాధ్యాయులు సుర్వి జగతి, తదితరులు పాల్గొన్నారు.

విస్తృతంగా సీపీఐ(ఎం) ప్రచారం



ఇబ్రహీంపట్నంలో ఎర్రదండు కదం తొక్కింది. ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే సీపీఐ(ఎం) అభ్యర్థికి యాదయ్యను గెలిపించాలని పిలుపునిచ్చింది. ర్యాలీకి వేలాదిగా తరలివచ్చిన సీపీఐ(ఎం) శ్రేణులతో మంచాల, యాచారం, ఇబ్రహీంపట్నం మండలాలు ఎరుపుమయమయ్యాయి. ఈ ర్యాలీని మంచాల మండల కేంద్రంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ ప్రారంభించారు. యాచారం మండలం మేడిపల్లిలో సీపీఐ(ఎం) ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ కార్యదర్శి పి మధు పాల్గొని సీపీఐ(ఎం) అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ప్రశ్నించే గొంతు అసెంబ్లీలో ఉండాలని, అందుకు ప్రజలు అవకాశం ఇవ్వాలని కోరారు. నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో వారు పర్యటించి సీపీఐ(ఎం) అభ్యర్థిని గెలిపిస్తే చేసే పనులను ప్రజలకు వివరించారు. ప్రచారంలో నాయకులు, కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు. నవతెలంగాణ-రంగారెడ్డిప్రతినిధి

















కాంగ్రెస్‌తోనే కల్వకుర్తి అభివృద్ధి

- కాంగ్రెస్ సీనియర్ నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి
- జంగారెడ్డిపల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-ఆమనగల్

కాంగ్రెస్‌తోనే కల్వకుర్తి నియోజకవర్గం అభివృద్ధి సాధ్యమవుతుందని కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ఐక్యత ఫౌండేషన్ చైర్మెన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలోని జంగారెడ్డిపల్లి గ్రామంలో సోమవారం స్థానిక నాయకులతో కలిసి ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కల్వకుర్తి అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన ఓటర్లను వేడుకున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఇందిరమ్మ ఇండ్లు, మహాలక్ష్మి, గృహ జ్యోతి, చేయూత, యువ వికాసం, రైతు భరోసా తదితర పథకాలను అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు, మహిళలు బతుకమ్మలు కోలాటాలతో సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డికి విజయ తిలకం దిద్ది మంగళహారతులతో ఘనస్వాగతం పలికారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుర్రం కేశవులు, మాజీ ఎంపీపీ ధనుంజయ, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు వస్పుల మానయ్య, మైనార్టీ నాయకులు ఖాదర్ ఖాద్రీ, యూత్ కాంగ్రెస్ జిల్లా, తాలూకా అధ్యక్షులు రవికాంత్ గౌడ్, రాపోతు అనిల్ గౌడ్, జిల్లా కార్యదర్శి కృష్ణ నాయక్, ఖలీల్, గబ్బర్ యాదవ్, మైసయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వాలు మారినా దళితుల బతుకులు మారలేదు

- ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి మహేష్

నవతెలంగాణ-షాద్‌నగర్

ఎన్ని ప్రభుత్వాలు మారినా దళితుల బతుకులు మారడం లేదని ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి మహేష్ అన్నారు. సోమవారం షాద్‌నగర్ పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో గల అంబెడ్కర్ విగ్రహం ముందు నియోజకవర్గ అధ్యక్షులు ప్రశాంత్ కుమార్ ఆధ్వర్యంలో పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యదర్శి పాల్గొని మాట్లాడారు. 75 ఏండ్ల స్వతంత్ర భారతదేశంలో దళితులను వీడని అంటరానితనం పరిస్థితులు స్పష్టంగా కనిపిస్తున్నాయని, ఎన్ని ప్రభుత్వాలు మారినా అంటరానితనం, అణచివేత, భౌతిక దాడులు, అన్యాయాలు, అవినీతి దళిత సమాజాన్ని పీడిస్తుందన్నారు. కాబట్టి భవిష్యత్తులో ఏర్పడే ప్రభుత్వాలు కుల రహిత సమాజం కోసం మరియు సామాజిక, ఆర్థిక, రాజకీయ, వైద్య, విద్య రంగాలల్లో పూర్తిస్థాయిలో సమాన అవకాశాలు కల్పించాలని తెలిపారు. కులరహిత సమాజం కోసం ప్రభుత్వ ఆధ్వర్యంలోనే విస్తృతంగా కార్యక్రమాలు



నిర్వహించాలన్నారు. విద్యా, వైద్యాన్ని పూర్తిగా జాతీయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు బేగరి ప్రభాకర్, జిల్లా ఉపాధ్యక్షులు తెరుపల్లి ప్రవీణ్, మైలారం సుబ్రహ్మణ్యం, మల్లెపల్లి శ్రీనివాస్, రమేష్, నరసింహ, రాజేష్, గోపి, సుమన్, రాజు, సాయి తేజ్, శివ, గౌతమ్, ఎండి జాంగిర్, దినకర్, హరి ప్రసాద్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే బంగారు భవిష్యత్తు







- కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి, పీసీసీ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్
- మక్తమాధారం, రావిచేడ్, మద్దెల కుంట తాండాలో ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-ఆమనగల్

కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాల ప్రజలకు బంగారు భవిష్యత్తు లభిస్తుందని కల్వకుర్తి అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి, టీపీసీసీ కార్యవర్గ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కడ్తాల్ మండలంలోని మక్తమాధారం, రావిచేడ్, మద్దెల కుంట తాండాలో సోమవారం కాంగ్రెస్ మండల అధ్యక్షులు సబావత్ బిచ్యా నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, పీసీసీ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొని మాట్లాడారు. మోసపూరిత వాగ్దానాలతో కాలం గడుపుతున్న బీఆర్ఎస్ పాలనతో విసుగు చెందిన ప్రజలు మార్పు కోరుకుంటున్నారని చెప్పారు. అవినీతి అసమర్థ పాలన అంతం కావాలంటే కాంగ్రెస్‌కు మద్దతుగా నిలిచి బీఆర్ఎస్ అభ్యర్థిని చిత్తుచిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే నాలుగు వేలు వృద్ధాప్య పింఛన్లు, వివాహిత మహిళలకు రూ.2,500లు, రూ.500 లకే గ్యాస్ సిలిండర్, పల్లెలు పట్టణాలు అనే తేడా లేకుండా 24 గంటలు విద్యుత్ సరఫరాతో పాటు పేదల ఇండ్లకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, కౌలురైతులతో సహా రైతులకు అందరికీ రైతు భరోసా ఏడాదికి రూ.15 వేలు, ఉపాధి కూలీలకు రూ.12 వేలు, ఇంటి స్థలం లేని వారికి స్థలంతో పాటు ఇల్లు కట్టుకోవడానికి రూ.5 లక్షలు అందజేస్తామని హామీ ఇచ్చారు. వీటితోపాటు మ్యానిఫెస్టోలో పొందుపరిచిన అన్ని సంక్షేమ పథకాలను కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో అమలు చేస్తామని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో మహిళలు యువతీ యువకులు సాంప్రదాయ పద్ధతిలో కసిరెడ్డితో పాటు పార్టీ నాయకులకు విజయ తిలకం దిద్ది మంగలహారతులతో ఘనస్వాగతం పలికారు. కార్యక్రమంలో డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బీక్యా నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ ముదిరాజ్, సర్పంచ్లు భారతమ్మ విఠలయ్య గౌడ్, మాజీ సర్పంచులు మహేందర్ రెడ్డి, యాదయ్య, చీమర్ల అర్జున్ రెడ్డి, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు బాలరాజు, నాయకులు డాక్టర్ శ్రీనివాస్, సంతోష్ కుమార్, జనార్దన్ గౌడ్, ఎక్బాల్ పాషా, శాబుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



నిరుపేద ఇంటి నిర్మాణానికి జడ్పీటీసీ చేయూత

నవతెలంగాణ-ఆమనగల్

కడ్తాల్ మండలం గానుగుమర్ల తాండా గ్రామ పంచాయతీ పరిధిలోని కానుగుబాయి తాండాకు చెందిన కొర్ర రవి ఆర్థిక ఇబ్బందులతో తన ఇంటి నిర్మాణాన్ని అసంపూర్తిగానే వదిలి పెట్టాడు. విషయం తెలుసుకున్న జిల్లా పరిషత్ గ్రామీణాభివృద్ధి శాఖ స్టాండింగ్ కమిటీ సభ్యులు, కడ్తాల్ మండల జడ్పీటీసీ సభ్యులు జర్పుల దశరథ్ నాయక్ సోమవారం తాను స్థాపించిన జర్పుల రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రవి కుటుంబానికి రూ.10 వేలు ఆర్థికసాయం అందజేశారు. అదేవిధంగా స్థానిక ఉపసర్పంచ్ శారదా పాండు నాయక్ రవి ఇంటి నిర్మాణానికి తన వంతు సహాయంగా రూ.5 వేలు అందజేశారు. ఈకార్యక్రమంలో నాయకులు వెంకటయ్య జంగయ్య, రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప పడి పూజ

నవతెలంగాణ-గండిపేట్



నార్సింగి మున్సిపాలిటీ కోకాపేట్ గ్రామంలో అయ్యప్పపడి పూజ ఘనంగా నిర్వహించారు. సోమవారం కోకాపేట్ గ్రామానికి చెందిన శ్రీనివాస్‌యాదవ్ సమక్షంలో నిర్వహించి పూజా కార్యక్రమానికి కాంగ్రెస్ మండలాధ్యక్షులు క్యాతం అశోక్‌యాదవ్ ముఖ్యులుగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో గురుస్వాములు రామ్‌యాదవ్, కైరంకొండ రామ్, జల్లి వెంకటేష్, గురు స్వామి సంజీవకుమార్ తదితరులు పాల్గొన్నారు.

హైదర్షాకోట్‌లో షార్టు సర్క్యూట్

తప్పిన ప్రాణ నష్టం

నవతెలంగాణ-గండిపేట్



బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ హైదర్షాకోట్‌లో ఓ ఇంట్లో షార్టు సర్క్యూట్‌తో మంటలు ఎగిసి పడ్డాయి. ఆదివారం రాత్రి సమయంలో హైదర్షాకోట్ సాయి ఎంక్లేవ్ కాలనీ ఐదో వార్డులో ఓ ఇంట్లో షార్టు సర్క్యూట్‌తో మంటలు అంటుకున్నట్టు స్థానికులు గుర్తించారు. ఇంట్లో వెళ్లి చూడగా వాషింగ్ మిషన్, కూలర్, ఫ్రిజ్ ఇతర వస్తువులు బూడిదయ్యాయి. ఇంట్లో ఎవ్వరూ లేకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. ఘటన స్థలాన్ని బండ్లగూడ మున్సిపల్ కమిషనర్ పరిశీలించారు. ఐదోవ కార్పొరేటర్ షాపూరం శ్రీనాథ్‌రెడ్డి పరిశీలించి బాధిత కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. కార్యక్రమంల్లో కమిషనర్ శరత్‌చంద్ర, స్వప్న చౌదరీ, నాగరాజు, వినోద్, మహేందర్, సర్దార్, ఎట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

డీసీసీ ఉపాధ్యక్షుడిగా సుంకిరెడ్డి వరప్రసాద్ రెడ్డి

- జిల్లా అధ్యక్షుని చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్న వరప్రసాద్ రెడ్డి

నవతెలంగాణ-ఆమనగల్



కాంగ్రెస్ సీనియర్ నాయకులు సుంకిరెడ్డి వరప్రసాద్ రెడ్డి నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులుగా నియమితులయ్యారు. ఈమేరకు సోమవారం జిల్లా అధ్యక్షులు డాక్టర్ వంశీ కృష్ణ సుంకిరెడ్డి వరప్రసాద్ రెడ్డికి నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వరప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా ఉపాధ్యక్షులుగా బాధ్యతలు అప్పగించిన పార్టీ అధిష్టానంతో పాటు అందుకు సహకరించిన రంగారెడ్డి, నాగర్ కర్నూల్ జిల్లాల నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతమే లక్ష్యంగా ముందుకు వెళ్ళడంతో పాటు పార్టీ నాయకులతో కలిసి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రవికాంత్ గౌడ్, కల్వకుర్తి నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపోతు అనిల్ గౌడ్, ఆమనగల్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి జరగాలంటే ఆనంద్‌నే గెలిపించాలి



- ఎమ్మెల్యే సతీమణి సబితా ఆనంద్

నవతెలంగాణ-మర్పల్లి

వికారాబాద్ నియోజకవర్గం మరింత అభివృద్ధి సాధించాలంటే ఎమ్మెల్యేగా మెతుకు ఆనంద్‌ను మరోసారి గెలిపించాలని ఎమ్మెల్యే ఆనంద్ సతీమణి సబితా ఆనంద్ అన్నారు. మండలంలోని కల్కోడ గ్రామంలో సోమవారం ఎమ్మెల్యే ఆనంద్ గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ అభివృద్ధే లక్ష్యంగా ఎమ్మెల్యే ఆనంద్ పనిచేశారన్నారు. మరోసారి ఆశీర్వదించి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆమె కోరారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు

ప్రతీ కార్యకర్త సైనికుడిలాగా పని చేయాలి



- ఎంపీ డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి
- మర్పల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మల్లేశం సమక్షంలో పార్టీలో పలువురు చేరిక

నవతెలంగాణ-బంట్వారం

ప్రతి కార్యకర్త సైనికుడిలాగా పని చేయాలని ఎంపీ డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి అన్నారు. గడ్డం రంజిత్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలో మర్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దుర్గం చెరువు మల్లేశం సమక్షంలో మండల కేంద్రానికి చెందిన పలువురు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎంపీ డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి కార్యకర్త ఆనంద్ గెలుపు కోసం సైనికుడిలా పనిచేయాలన్నారు. కార్యక్రమంలో రొంపల్లి ఎంపీటీసీ శ్రీకాంత్ రెడ్డి, సీనియర్ నాయకులు సిరంపురం అనంతయ్య, నాయకులు శరణారెడ్డి, చంద్ర శేఖర్‌రెడ్డి, ప్రవీణ్, ఎర్ర అనంతి, శాంత్ కుమార్, శివకుమార్,శ్రీకాంత్, వెంకటేష్, బసంత్, నాయకులు, కార్యకర్తలున్నారు.

బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం





నవతెలంగాణ-నవాబుపేట్

చేవెళ్ల నియోజకవర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే కాలె యాదయ్య తరపున ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండలంలో మాదిరెడ్డిపల్లి గ్రామంలో సోమవారం ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ అందుతున్నాయని పేదలకు సంక్షేమపథకాలతో లబ్ధిచేకూరిందన్నారు. మండల పరిధిలోని మదిరెడ్డి పల్లి గ్రామంలో సోమవారం ఎమ్మెల్యే కోసం ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. వారు మాట్లాడుతూ..నాయకులు వైస్ ఎంపీపీ బందే గౌడ్, మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షులు రావుగారి వెంకట్ రెడ్డి, మండలాధ్యక్షుడు కందాడ నాగిరెడ్డి, పోలీసు రామ్ రెడ్డి, మల్లారెడ్డి, ఆనంద్ రెడ్డి,దయాకర్ రెడ్డి ప్రభాకర్, మల్లేశం, ప్రకాశం, రంగారెడ్డి, దేవయ్య, సర్పంచులు ఎండిరఫీ, పర్మయ్య, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

24 గంటల కేసీఆర్ కావాలా..3 గంటల కాంగ్రెస్ కావాలా



- అభివృద్ధి చేయని గల్లీ లేదు.. సంక్షేమ ఫలాలు అందని ఇల్లూ లేదు
- పరిగి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మహేష్ రెడ్డి

నవతెలంగాణ-దోమ

24 గంటల కరెంట్ ఇస్తున్న కేసీఆర్ కావాలా..3గంటల కరెంట్ చాలన్న రేవంత్ రెడ్డి కావాలన అని పరిగి బీఆర్ఎస్ అభ్యర్థి మహేష్ రెడ్డి అన్నారు. సోమవారం దోమ మండల పరిధిలోని గుండాల తండ నుండి మండల ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి తెలంగాణ సాధించి రైతులకు ఉచిత నాణ్యమైన విద్యుత్, ఇళ్లకు సరిపడ విద్యుత్ ఇవ్వటమే కాకుండా రూ.2 వేల పింఛన్ రైతుబంధు, రైతుబీమా ఇవ్వటమే కాకుండా అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్న విషయం గమనించాలన్నారు. కేసీఆర్ గెలువగానే 'సౌభాగ్యలక్ష్మి' తో18ఏండ్లు నిండిన మహిళలకు నెలకు రూ.3 వేలు ఇస్తామన్నారు. ఆరోగ్యశ్రీ పరిమితి రూ.15 లక్షల పెంపు సన్నబియ్యం అందరికీ దళిత, బీసీ బంధులు ఇస్తామన్నారు. 60 ఏండ్లు పాలించిన కాంగ్రెస్‌కూ ఓటు వేస్తే మళ్ళీ రాష్ట్రం 100ఏండ్లు వెనక్కి పోతుందన్నారు. మళ్ళీ ప్రభుత్వం రాగానే దాదాపూర్ గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జడ్పీటీసీ కొప్పుల నాగిరెడ్డి, మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు కె.రాజిరెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు భోయిని లక్ష్మయ్య, సొసైటీ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, వైస్ ఎంపీపీ మల్లేశం, పార్టీ అధ్యక్షులు గోపాల్ గౌడ్, కో ఆప్షన్ సభ్యులు ఖాజాపాషా, సర్పంచులు సుజాత వెంకట్ రెడ్డి, ఆంజనేయులు, కవిత శ్రీనివాస్ రెడ్డి, యాదయ్య సాగర్, రాములు, శాంత కొండ రెడ్డి, మోహన్, లక్ష్మన్, ఆయా గ్రామల సర్పంచులు, ఎంపీటీసీ, పార్టీ పెద్దలూ, ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కారు గుర్తుకు ఓటేద్దాం అభివృద్ధిని సాధిద్దాం

- బీఆర్ఎస్ రాష్ట నాయకులు శ్రీశైల్ రెడ్డి

నవతెలంగాణ-తాండూర్ రూరల్



కారు గుర్తుకు ఓటేద్దాం అభివృద్ధిని సాధిద్దామని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు శ్రీశైల్ రెడ్డి అన్నారు. సోమవారం తాండూరు మండలం ఎల్మకన్నా, చెంగేస్పూర్ గ్రామాల్లో.ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ అభ్యర్థి రోహిత్ రెడ్డిని మరోసారి ఆశీర్వదించి అసెంబ్లీకి పంపించాలన్నారు. రాష్ట్రంలో రైతులకు అనేక సంక్షేమ పథకాలు అందిస్తూ, ఇంటికి పెద్దన్నగా మహిళలకు పింఛన్లు ఒంటరి మహిళలకు పింఛన్లు, ఆరోగ్య బీమా ఆరోగ్యశ్రీ పథకాలు అందిస్తున్న ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు. కార్యక్రమంలో సర్పంచులు నాగమ్మ, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు నరేందర్ రెడ్డి, గౌతాపూర్, సర్పంచ్ రాజప్ప గౌడ్, వీరేందర్ రెడ్డి వసంత్ కుమార్, జెడ్పి వైస్ చైర్మన్ విజయ్ కుమార్ అలియాస్ పరశురాం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఉమాశంకర్, రామ్ లింగారెడ్డి, హనుమాన్ టెంపుల్ చైర్మన్ ప్రశాంత్ గౌడ్ ప్రవీణ్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ భీమ్ రెడ్డి, చిన్న శేఖర్ వెంకటయ్య గౌడ్ జగదీష్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



నవతెలంగాణ-దోమ

మండల పరిధిలోని దొంగ ఎంకేపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవాన్ని జరుపుకున్నారు. 6-7వ తర గతి విద్యార్థులు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ప్రధానోపాధ్యాయులుగా అనురాగ్ చారీ, మండల విద్యా అధికారిగా దినేష్, జిల్లా విద్యా అధికారిగా శ్రీనిధి తమ విధులను ఒక్కరోజు చక్కగా నిర్వహిం చారు. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ..ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని క్రమశిక్షణతో కూడిన విద్య జీవితాన్ని ముందుకు తీసుకు పోతుందన్నారు. ఒక్క రోజు ఉపాధ్యాయులుగా వ్యవహరించిన ఉపాధ్యా యులు ఈరోజు వారికి ఎదురైన వారి అనుభావాలను తెలిపారు. కార్య క్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామాంజనేయులు, పాఠశాల ఉపాధ్యాయులు వీరప్ప, మల్లమ్మ, మహేశ్వరీ అంగన్‌వాడీ ఉపాధ్యాయురాలు విజ యమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-మర్పల్లి

మండలంలోని కల్కోడ గ్రామంలో సోమవారం ఇంటింటి ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే సతీమణి సబితా ఆనంద్ పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మెతుకు ఆనంద్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామని ఆమె గ్రామస్తులను కోరారు. కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

- కార్పొరేటర్ హమీద్ పటేల్



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే బడుగు, బలహీన వర్గాలకు న్యాయం జరిగిందని కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్, యువజన నాయకులు ఆదిల్‌పటేల్ అన్నారు. డివిజన్ పరిధిలోని అంజయ్యనగర్, బంజారా నగర్‌లలో బీఆర్ఎస్ అభ్యర్థి అరెకపూడి గాంధీ తరపున ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ హయంలోనే మెరుగైన అభివృద్ధి జరిగిందన్నారు. మళ్లీ బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ పేరుక రమేష్ పటేల్, సెక్రటరీ జె.బలరాంయాదవ్, బీఆర్ఎస్ నాయకులు నరసింహ సాగర్, గౌరీ, రూపరెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, సురేష్‌యాదవ్, మంగమ్మ, తిరుపతి యాదవ్, రవి శంకర్ నాయక్, సిద్ధిక్ నగర్ బస్తీ అధ్యక్షులు బసవరాజు, హినాయత్, జుబెర్, అబ్దుల్ కరీం, సాగర్ చౌదరి, ఆనంద్ చౌదరి, వెంకటేష్, మంజుల, శ్యామల, పర్వీన్, తిరుపతి పటేల్, రజనీకాంత్, కేశం కుమార్, నీలం లక్ష్మణ్ ముదిరాజ్, డా సుదర్శన్, ఘోస్, సాయి బాబు, కృపాకర్, లావణ్య, ప్రభాకర్, వాసీమ్ పాల్గొన్నారు.

గగన్ పహాడ్‌లో పోలీసుల ఫ్లాగ్ మార్చ్



నవతెలంగాణ-శంషాబాద్

అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఆర్జిఐఏ పోలీసులు సోమవారం గగన్‌పహాడ్ ఏరియాలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏసీపీ రామచందర్ రావు, స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఆర్. శ్రీనివాస్, సీఏసీఎఫ్ సిబ్బంది కవాతు నిర్వహించారు.





బీఆర్ఎస్‌లో దండెం ప్రభంజనం

- యువతలో ఉత్సాహం రెట్టింపు
- మంచి రెడ్డి గెలుపుకు తిరుగు లేదు
- వందలాదిమంది కార్యకర్తలు ఎమ్మెల్యే సమక్షంలో చేరికలు



నవతెలంగాణ-అబ్దుల్లాపూర్‌మెట్

కాంగ్రెస్ పార్టీ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నుంచి టికెట్ ఆశించిన టీపీసీసీ మాజీ కార్యదర్శి దండెం రాం రెడ్డి కాంగ్రెస్ అనైక్యత వల్ల టికెట్ రాక కాంగ్రెస్ రెబల్ అభ్యర్థిగా నామినేషన్ వేసి ఉపసంహరణ చేసుకున్నారు. కాంగ్రెస్ చేసిన మోసాన్ని నిరసిస్తూ ఇటీవల కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ చేరారు. అలాగే ఇబ్రహీం ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డి సమక్షంలో నియోజకవర్గంలోని యాచారం, మంచాల, ఇబ్రహీంపట్నం,అబ్దుల్లాపూర్ మెట్ మండలాలకు చెందిన వేలాదిమంది కార్యకర్తలను బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. సోమవారం పెద్ద అంబర్ పేట మున్సిపల్ ఇందిరా గార్డెన్‌లో కార్యకర్తల జాయినింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి కార్యకర్తలను సాధారణంగా ఆహ్వానిస్తూ శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దండెం రాంరెడ్డి విద్యార్థి దశ నుంచి ఎన్ఎస్ యుఐ నాయకుడుగా, కాంగ్రెస్‌లో టీపీసీసీ కార్యదర్శిగా తనదైన ముద్ర వేసుకుని క్రియాశీలకంగా పనిచేశారన్నారు.



తన సేవలను పొందిన కాంగ్రెస్ దండెం రామ్‌రెడ్డిని మోసగించిందని అన్నారు. అందుకే తెలంగాణ సంక్షేమ అభివృద్ధికి తన వంతు బాధ్యతను అందించాలని బీఆర్ఎస్‌లో చేరారన్నారు. 15ఏండ్లుగా నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసినట్టు తెలిపారు. తనను మరోసారి గెలిపించాలని మంచిరెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

గ్రామాలను చుట్టేస్తున్న కారు



- కవ్వగూడలో బీఆర్ఎస్ విస్తృత ప్రచారం

నవతెలంగాణ-శంషాబాద్

కారు దుమ్ము లేపుతూ అన్ని గ్రామాలను వరుసగా చుట్టేస్తున్నది. ప్రతిపక్షాలకు అందనంత దూరంలో దూసుకుపోతున్నది. ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ గెలుపు కోసం శంషాబాద్ మండల పార్టీ శ్రేణులు ఆయా గ్రామాలను చుట్టేస్తున్నాయి. సోమవారం మండల పరిధిలోని కవ్వగూడ గ్రామంలో కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రకాష్ గౌడ్‌ను గెలిపించాలని కోరుతూ ఆ గ్రామ సర్పంచ్ దేవరకొండ రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దీద్యాల జయమ్మ శ్రీనివాస్, జడ్పీటీసీ నీరటి తన్వీరాజు ముదిరాజ్ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు కె.చంద్రారెడ్డి, వైస్ ఎంపీపీ నీలం మోహన్, పార్టీ సీనియర్ నాయకుడు గణేష్‌గుప్త, పీఏసీఎస్ చైర్మన్లు బొమ్మ దవనాకర్‌గౌడ్, బుర్కుంట సతీష్, ప్రధాన కార్యదర్శి మోహన్ రావు, నాయకులు కె.మహేందర్‌రెడ్డి, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మురళీ, తదితరులు పాల్గొన్నారు.





యువతీ ఆత్మహత్య

నవతెలంగాణ- మియాపూర్

రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక మహిళ ఆత్మహత్య చేసుకుంది. ఈ సంఘటన సోమవారం జరిగింది. రాయదుర్గం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారంమధుర నగర్‌లోని తిరుమల మహిళా పీజీ హాస్టల్‌లో ఏలూరు వీణ (25) ప్రయివేట్ ఉద్యోగం చేస్తూ జీవనం కొనసాగిస్తుంది. ఈ క్రమంలో తను ఉండే హాస్టల్లో చీరతో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. వ్యక్తిగత సమస్యలు, ఇతర కారణాల అనే అంశంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

బీఆర్ఎస్‌లోకి బీజేపీ మహిళా మోర్చా నాయకురాలు



నవతెలంగాణ-చందానగర్

బీఆర్ఎస్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు చూసి ఆకర్షితులై పలు పార్టీలకు చెందిన నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని చందానగర్ డివిజన్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్‌రెడ్డి తెలిపారు. సోమవారం చందానగర్ డివిజన్ బీజేపీ మహిళామోర్చ అధ్యక్షురాలు శోభా దుబే, యువ నాయకులు శ్రీకాంత్, ప్రశాంత్‌రెడ్డి, దేవలతో పాటు రెండు వందల మంది బీజేపీని వీడి బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు రఘు నాథ్‌రెడ్డి, కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వా నించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం అన్నారు. మళ్లీ బీఆర్ఎస్ అభ్యర్థి గాంధీని గెలిపించాలని కోరారు.

బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే కాంగ్రెస్ ధ్యేయం

- కాంగ్రెస్ చేవెళ్ల నియోజకవర్గం అభ్యర్థి పామేన భీంభారత్

నవతెలంగాణ-షాబాద్

బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా పనిచేసే కాంగ్రెస్‌ను గెలిపించి, తెలంగాణలో దొరల ప్రభుత్వానికి చరమగీతం పాడాలనీ కాంగ్రెస్ చేవెళ్ల నియోజకవర్గం అభ్యర్థి పామేన భీంభారత్ అన్నారు. టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి, టీపీసీసీ కార్యదర్శులు పీసరి సురేందర్‌రెడ్డి, రాంరెడ్డి, నాయకులు సున్నపు వసంతం, సీపీఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య, తదితరులతో కలిసి మండల పరిధిలోని సోలిపేట్, పెద్ద సోలిపెట్, మద్దూర్, హైతాబాద్, పెదవేడు, నాన్దారాన్‌పేట్, దామరపల్లి, లింగారెడ్డి గూడా, సాయిరెడ్డిగూడా, మాచనపల్లి, అంతిరెడ్డి గూడ, చందనవెల్లి, రుద్రారం తదితర గ్రామాల్లో సోమవారం కాంగ్రెస్ పార్టీ ప్రచారం నిర్వహించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలతో అన్ని వర్గాలకు లబ్ది చేకూరుతుందని. ఆదివారం షాబాద్ మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో ఆరు గ్యారంటీల గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ ఆరు గ్యారంటీలతో అన్ని వర్గాలకు లబ్ది చేకూరుతుందన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు నెలకు రూ. 2500, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రూ.500లకే వంట గ్యాస్ అంజేస్తామన్నారు. గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తామన్నారు. రైతు భరోసా ద్వారా ప్రతి యేట



మద్దూర్‌లో ప్రజల ఉద్దేశించి మాట్లాడుతున్న భీంభరత్



సోల్ పెట్‌లో మహిళను ఓటు అభ్యర్థిస్తున్న భీంభారత్

రైతులకు ఎకరానికి రూ.15 వేలు, వ్యవసాయ కూలీలకు రూ.12 వేలు, వరి పంటకు క్వింటాలుకు రూ.500 బోనస్ అందజేస్తామన్నారు. ఇందిరమ్మ ఇండ్లు పథకం ద్వారా ఇంటి స్థలం, ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఆర్థిక సహాయం, ఉద్యమ కారులకు 250 చ.గజాల ఇంటి స్థలాన్ని అందిస్తామన్నారు. యువ వికాసం ద్వారా విద్యార్థులకు రూ. 5 లక్షల విద్యా భరోసా కార్డు ప్రతి మండల కేంద్రంలో తెలంగాణ ఇంటర్‌నేషనల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తామన్నారు. చేయూత ద్వారా నెలకు రూ.4 వేల పింఛన్లు, రూ. 10 లక్షల రాజీవ్ ఆరోగ్యశ్రీ బీమా వంటి ఎన్నో సంక్షేమ అభివద్ధి పథకాలను కాంగ్రెస్ అమలు చేయనున్నట్టు తెలిపారు. దివంగత వైఎస్ఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు దేశంలో ఏరాష్ట్రంలో కూడా అమలు చేయని ఫీజు రీయింబర్స్‌మెంట్, ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ ఆరోగ్యశ్రీ 108, ఏకకాలంలో రుణమాఫీ, ఉచిత విద్యుత్ వంటి ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేసినట్టు గుర్తు చేశారు. 4కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను గుర్తించి, అప్పటి యూపీఏ చైర్‌పర్సన్ సోనియాగాంధీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేశారని చెపన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కృతజ్ఞతగా సోనియమ్మకు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించి కానుకగా ఇద్దామన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలుపుతోనే బడుగు, బలహీన వర్గాల ప్రజలకు సరైన న్యాయం జరుగుతోందన్నారు. తొమ్మిదిన్నర ఏండ్ల బీఆర్ఎస్ పాలనలో ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారంటీలను తప్పకుండా నెరవేర్చుతామన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి అశ్వక్ అలీ, ఎంటీసీలు కుమ్మరి చెన్నయ్య, పొన్న జయమ్మ వెంకట్ రెడ్డి, అశోక్, ఆయా గ్రామాల సర్పంచులు నరేందర్ రెడ్డి, మాజీ సర్పంచులు జనార్దన్ రెడ్డి, నాయకులు తమ్మలి రవీందర్, స్వామి, నర్సింలు, సుభాష్‌రెడ్డి, పీసరి వెంకటరెడ్డి, మాణిక్‌రెడ్డి, శ్రీరామ్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మహేందర్‌గౌడ్, సత్యనారాయణ రెడ్డి, పెంటారెడ్డి, యాదయ్య, జంగయ్య, శేఖర్, కిషోర్ నాయక్, సీపీఐ నాయకులు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, మాజీ ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ చీకటి కష్టాలను ప్రజలు గుర్తుంచుకోవాలి

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

నవతెలంగాణ-యాచారం

కాంగ్రెస్ పాలనలో కరెంటు చీకటి కష్టాలను ప్రజలంతా గుర్తుంచుకోవాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డి గుర్తు చేశారు. సోమవారం యాచారం మండల పరిధిలోని మంతన్ గౌరెల్లి, చేసి తండా, మాల్, నల్లవెల్లిల్లో కిషన్ రెడ్డి ఎన్నికల ప్రచార రోడ్ షోను నిర్వహించారు. మంతన్ గౌరెల్లి లో ఎమ్మెల్యేకు ప్రజలంతా బ్రహ్మరథం పట్టారు. ఆ గ్రామంలో ఎక్కడ చూసినా గులాబీ జెండాలతో మార్మోగింది. గ్రామాల్లో అడుగడుగునా కిషన్ రెడ్డికి ప్రజలు నిరాంజనాలు పలికారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రచారాన్ని ఉద్దేశించి కిషన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలంతా సీఎం కేసీఆర్ పాలనకు ఓటు వేయాలని కోరారు. నియోజకవర్గంలో పదిహేనేండ్ల కాలంలో ఎంతో అభివృద్ధిని సాధించిందని గుర్తు చేశారు. ప్రజలకు ఉపాధి కల్పించేందుకు ఎన్నో కంపెనీలు వచ్చాయనీ, దీంతో నియోజకవర్గ యువతకు ఉపాధి అవకాశాలు పెరిగినట్టు తెలిపారు. సీఎం అందించిన సంక్షేమ పథకాలతో ప్రతి కుటుంబం లబ్ది పొందిందని చెప్పారు. మరోసారి యాచారం మండల ప్రజలు గులాబీ జెండాకు పట్టం కట్టాలని విజ్ఞప్తి చేశారు. రాబోయే కాలంలో బి.ఎన్.రెడ్డి నుంచి నాగార్జునసాగర్ వరకు నాలుగు లైన్ల రోడ్డు నిర్మిస్తామన్నారు. మరోసారి తనకు ఓటేసి గెలిపించాలని ప్రజలను విన్నవించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కర్నాటి రమేష్ గౌడ్, జడ్పీటీసీ చిన్నాల్ల జంగమ్మ, పీఏసీఎస్ వైస్ చైర్మన్ కారింగ్ యాదయ్య, సర్పంచులు విజయ లక్ష్మి, మారు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శంకర్ నాయక్, ఎంపీటీసీ ఇస్రత్ బేగం, నాయకులు ఓ యాదయ్య గౌడ్, మాజీ సర్పంచ్ జిల్లా రాములు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ కేసీఆర్ పాలనలో ఆగం

- ఎంతోమంది రైతులు ఆత్మహత్యలు..
- బీఆర్ఎస్ పాలనలో విద్యా వ్యవస్థ, ఆర్టీసీ ఆగం
- ప్రాంతీయ స్థానికులకు ఇవ్వనీ డబుల్ బెడ్రూం ఇండ్లు
- ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీలపై చిన్నచూపు..
- కాంగ్రెస్ అధికారంలోనికి వస్తే రూ.500లకే గ్యాస్ సిలిండర్
- ఒకే దఫాలో రూ.2 లక్షల రుణమాఫీ
- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-మహేశ్వరం,కందుకూరు

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోనికి వస్తే రూ.500 లకు గ్యాస్ సిలిండర్, ఒకే దఫాలో రూ.రెండు లక్షల రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కిచ్చెన్న గారి లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం మహేశ్వరం మండలంలోని ఆకన్‌పల్లి, మంచన్‌పల్లి, పెండ్యాల, గట్టుపల్లి, పెద్ద తండా, మంఖాల్, ఇమామ్ గూడా,







రావిరాల గ్రామాల్లో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ కేసీఆర్ పాలనలో ఆగమైందన్నారు. ఎంతోమంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆర్టీసీని సర్వనాశనం చేశారనీ, విద్యావ్యవస్థను గాలికి వదిలేసి, కేజీ టూ పీజీ మాటలకే పరిమితమైయ్యాయని అన్నారు. విద్యా వ్యవస్థకు నిధులు కేటాయించకుండా విద్యార్థులతో చెలగాటమాడి ఆత్మహత్యలకు పాల్పడ్డారని ఆందోళన వ్యక్తం చేశారు. రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పి నిరుద్యోగులను నట్టేట ముంచారని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ,బీసీలను, మైనార్టీలను చిన్నచూపు చూస్తున్నారనీ, ప్రతి ఎమ్మెల్యే అవినీతిలో కూరుకుపోయారని వారిపై ఎలాంటి చర్యలు కూడా తీసుకోవడం లేదన్నారు. మంత్రి సబితా ఇంద్రారెడ్డి డబుల్ బెడ్రూం ఇండ్ల విషయంలో యాకత్పురా, చార్మినార్, చంద్రాంగుట్ట, బార్కాస్ ఎర్రగుంట ప్రాంతాల వారికి డబుల్ బెడ్రూం ఇండ్లు మంజూరు చేశారనీ, స్థానికులకు మాత్రం డబుల్ బెడ్రూం ఇండ్లు ఇవ్వలేదని దుయ్యబట్టారు. మహేశ్వరం నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ నామ రూపాలు లేకుండా పోతుందని గెలిచేది కాంగ్రెస్సేనని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు, నాయకులు సమిష్టి కృషితో ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ముఖ్య కార్యకర్తలు నాయకులు అభిమానులు పాల్గొన్నారు.



'ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించండి'



నవతెలంగాణ-కందుకూరు

ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించాలని బీజేపీ మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు. సోమవారం వివిధ గ్రామాలలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ అవినీతిలో ప్రజలు విసిగిపోయారనీ, ప్రజలు మార్పు కోరుకుంటున్నారని చెప్పారు. బీజేపీ అధికారంలోనికి వస్తే తెలంగాణకు తొలి బీసీ ముఖ్యమంత్రిని చేస్తుందన్నారు. పెట్రోల్ డీజిల్ పై సుమారు 15 రూపాయల వ్యాట్ తగ్గింపు జరుగుతుందన్నారు. అందరికీ ఉచిత విద్య, వైద్యం, 10 లక్షల మంది మహిళలకు ప్రభుత్వ ,ప్రయివేట్ రాంగాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పిసామన్నారు. మంత్రి సబితా రెడ్డి గెలుపు నల్లేరు మీద నడక లాంటిదేనని విమర్శించారు.

బీఆర్ఎస్‌లో చేరికలే నా విజయానికి నిదర్శనం





- పార్టీ కోసం కష్ట పడి పని చేసిన వారికి సరైన గుర్తింపు
- ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి

నవతెలంగాణ-తాండూరు

బీఆర్ఎస్‌లో చేరికలే నా విజయానికి నిదర్శనం అని ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి అన్నారు. సోమవారం సాయంత్రం తాండూరు పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే నివాసంలో యాలాల మండలం బీజేపీ సీనియర్ నాయకుడు రామ్య నాయక్, బషీరాబాద్ మండల క్యాద్గిరా గ్రామ బీజేపీ యువ నాయకుడు కోట్ పల్లి మండలం ఇందోల్, గుండ్ల మడుగు తండా చెందిన గ్రామాల కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి సమక్షంలో గులాబీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ మూడవసారి అధికారంలోకి రానుందని మళ్ళీ నేను భారీ మెజారిటీతో గెలవబోతున్నానని అన్నారు. ఎన్నికల్లో పార్టీ కోసం కష్ట పడి పని చేసిన వారికి సరైన గుర్తింపు లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తాండూరు వేసే మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విట్టల్ నాయక్ , బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రాజకీయం అంటే వ్యాపారమా..? సేవా..?

- అర్హత ఉన్నవాడే అసెంబ్లీలో ఉండాలి
- పద్ధతిఉన్న వారే పార్లమెంటులో ఉండాలి
- మర్యాద ఉన్నవాడే మేయర్ అవ్వాలి
- సభ్యత ఉన్నవాడే సర్పంచ్ అవ్వాలి
- ఇవి అన్ని ఉన్నవాడే రాజకీయ నాయకుడు అవుతాడు
- ఎన్నికల సమయంలోనే రాజకీయ నాయకులకు ప్రజలు గుర్తుకొస్తారా..?
- నోటా కే ఓటు అంటున్న మండల ప్రజలు, యువకులు

నవతెలంగాణ-దోమ

రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో మండలంలోని యువకులకు, ప్రజలకు అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అసలు రాజకీయమంటే సేవ నా వ్యాపారమా అని తెలియక యువకులు, ప్రజలు సతమత మవుతున్నారు.



మండల యువకులు మాత్రం రాజకీయాన్ని పూర్తిగా వ్యాపారంగా మార్చేశారని అతి తక్కువ సమయంలో రాజకీయ నాయకులు వేలకోట్లకు పడగా విప్పుతున్నారని, నిజమైన నాయకుడు సేవ కోసమే రాజకీయాల్లో వస్తే వేలకోట్ల ధనాన్ని ఏ విధంగా సంపాదిస్తారని, ప్రస్తుత సమాజంలో రాజకీయ ముసుగులో అధికారనీ గుప్పెట్లో పెట్టుకుని అక్రమాలకు పాల్పడుతూ ప్రజలకు రావాల్సిన ధనాన్ని నిలువున దోచేసుకుంటూ వేలకోట్లకు పడగ విప్పుతున్నారని మండలంలోని యువకులు, ప్రజలు రాజకీయ నాయకులపై అనుమానాలను వ్యక్తపరుస్తున్నారు. ప్రస్తుత సమాజంలో సేవ చేసే నాయకులు తక్కువ మంది ఉన్నారని అధికారం కోసం, ఆస్తుల కోసం మాత్రమే రాజకీయాల్లోకి వస్తున్నారని ప్రజలలో బలంగా నాటుకుపోయింది. మండల ప్రజలు మాత్రం ఓట్లు వేసి అలసిపోయామని ప్రజలను మోసం చేసే నాయకులు వస్తున్నారు గాని ప్రజాసేవ చేసే నాయకుడు ఇప్పటివరకు కనిపించడం లేదనే భావన మండల ప్రజల్లో ముఖ్యంగా యువకులలో వ్యక్తం అవుతున్నాయి. యువకులు మాత్రం 'నోటా' కే మా ఓటు అనే ధోరణిలో ఉన్నట్టు అర్థమవుతుంది. ఒక కార్యకర్త కార్యకర్తగానే మిగిలిపోతున్నాడని, ఎంతమంది పార్టీ కోసం పనిచేసినా నాయకులు ఉన్నారని, పూటకో జెండా రోజుకో కండువా పట్టుకుని కప్పుకునే నాయకులున్నారు. అటువంటప్పుడు రాజకీయ పార్టీలను నమ్మే పరిస్థితి లేదని అర్థమవుతుంది. ప్రజలు మాత్రం రాజకీయ నాయకులపై ఆ సహనాన్ని వ్యక్తపరుస్తున్నారు. ఎలక్షన్ల సమయంలోనే ప్రజలు గుర్తుకొస్తారా...? మిగిలిన 5 ఏండ్లు గుర్తుకురామా అని రాజకీయ నాయకులను ప్రశ్నిస్తున్నారు...? అర్హత ఉన్నవాడే అసెంబ్లీలో అడుగు పెట్టాలని పద్ధతిగల వారే పార్లమెంట్లో ఉండాలని మర్యాద తెలిసినవాడే మేయర్ కావాలని,సభ్యత కలిగినవాడే సర్పంచ్‌గా నిలబడాలని మండల ప్రజలు,యువకులు అంటున్నారు.

సీపీఐ(ఎం) అభ్యర్థికి ఓటేసి గెలిపించండి







- పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బి మధుసూదన్ రెడ్డి

గున్‌గల్‌లో సీపీఐ(ఎం) బైక్ ర్యాలీని ప్రారంభించిన నాయకులు

గ్రామాల్లో జోరుగా సాగిన బైకు ర్యాలీ

నవతెలంగాణ-యాచారం

పేదల పక్షాన నిలిచే ఎర్రజెండా అభ్యర్థి పగడాల యాదయ్య ను ఓట్లేసి గెలిపించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బి మధుసూదన్ రెడ్డి కోరారు. సోమవారం యాచారం మండల పరిధిలోని గున్‌గల్‌లో సీపీఐ(ఎం) బైక్ ర్యాలీని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి అలంపల్లి నరసింహ, ఆయన జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం సీపీఐ (ఎం) అభ్యర్థి పగడాల యాదయ్య బైక్ ర్యాలీ చింత పట్ల, నల్లవెల్లి, మాల్, మేడిపల్లి, నంది వనపర్తి, చిన్న తుండ్ల మీదుగా కొనసాగింది. ఈ ర్యాలీలో పార్టీ కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. పేదల పక్షాన ఉద్యమాలు చేసే ఎర్రజెండాను గెలిపించాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

దొరికిన ఫోను పోలీసులకు అప్పగింత



- మార్నింగ్ వాక్‌లో దొరికిన ఐఫోన్
- బాధితులు ఐఫోన్ రికవరీ చేసుకోవాలి
- పట్టణ సీఐ రాజేందర్ రెడ్డి

నవతెలంగాణ-తాండూరు

తాండూరు పట్టణ కేంద్రంలో సోమవారం ఉదయం దొరికిన ఐఫోన్ ను పోలీసులకు అప్పగించారు. తాండూరు పట్టణ సీఐ రాజేందర్ రెడ్డి తెలిపిన కథనం ప్రకారం వివరాలు ఎలా ఉన్నాయి తాండూరు పట్టణంలోని వాల్మీకీనగర్ ఎంపీటీ హాల్ వెనుక భాగంలో మాజీ సర్పంచ్ కేశవరావు, రాష్ట్ర గనులు, భూగర్భ వనరుల శాఖ మంత్రి మహేందర్ రెడ్డి పీఏ అంజిల్ రెడ్డిలు సోమవారం ఉదయం మార్నింగ్ వాక్ చేస్తు నడుచుకుంటూ వెళుతుండగా దారిలో ఐఫోన్ వారికి కనిపించింది.దానిని తీసుకుని వారు పట్టణ పోలీస్టేషన్‌లో సీఐ రాజేందర్ రెడ్డికి అందజేశారు. ఫోన్ ను పోగొట్టుకున్న బాధితులు ఎవరైనా ఉంటే పోలీస్టేషన్‌లో సంప్రదించాలని సీఐ రాజేందర్ రెడ్డి సూచించారు. నిజాయితిని చాటుకున్న మాజీ సర్పంచ్ కేశవరావును, పీఏ అంజిల్ రెడ్డిని పలువురు అభినందించారు.

ట్రాక్టర్ కింద పడి ఓ వ్యక్తి మృతి



నవతెలంగాణ-మర్పల్లి

ప్రమాదవశాత్తు ట్రాక్టర్ కింద పడి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన సోమవారం మండల కేంద్రంలో చోటు చేసుకుంది పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన పిట్టల హరిప్రసాద్ (60) గత 4 నెలల నుండి గ్రామపంచాయతీలో మొక్కలకు నీళ్లు పట్టేందుకు కాంట్రాక్ట్ కూలీగా పని చేస్తున్నాడు, సోమవారం మధ్యాహ్నం యధావిధిగా మొక్కలకు నీళ్లు పట్టేందుకు వాటర్ ట్యాంకర్లు నీళ్లు నింపుకొని మొక్కలకు నీళ్లు పట్టడానికి వెళ్తుండగా ట్రాక్టర్ డ్రైవర్ మైపాల్ అజాగ్రత్తగా నడపడంతో ట్రాక్టర్ పై కూర్చున్న హరి ప్రసాద్ కింద పడిపోగా ట్రాక్టర్ వెనుక టైరు హరి ప్రసాద్ పై నుండి వెళ్లడంతో తీవ్ర గాయాలయ్యాయి గమనించిన స్థానికులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా గమనించిన డాక్టర్లు అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు హరి ప్రసాద్ భార్య జోగా దేవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీధర్ రెడ్డి తెలిపారు

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే విద్యార్థుల సమస్యలు పరిష్కారం

- ఎన్ఎస్‌యూఐ మండల ఉపాధ్యక్షులు మహమ్మద్



నవతెలంగాణ-శంకర్‌పల్లి

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే, విద్యార్థుల సమస్యలు పరిష్కారమవు తాయని ఎన్ఎస్‌యూఐ మండల ఉపాధ్యక్షులు మహమ్మద్ అస్లాం అన్నారు. సోమవారం శంకర్‌పల్లిలో విలే కరుల సమావేశంలో మాట్లాడుత 2020 నుంచి 2022 వరకు శంకర్‌పల్లి లో ఎన్ఎస్‌యూఐగా పని చేసిన క్రమంలో ఈ ప్రాంతంలో విద్యార్థుల సమస్యల గురించి తెలుసుకుని పోరా టం చేశామన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం లేకపోవడం వల్ల విద్యార్థులకు న్యాయం చేయలేక పోయామని తెలిపారు. వచ్చే ఎన్నికలలో విద్యార్థులు, యువకులు అందరూ కలిసికట్టుగా కాంగ్రెస్‌ను గెలిపిస్తే మన విద్యార్థుల సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. తెలంగాణ రాష్ట్రానికి ఈ నియో జకవర్గానికి కుటుంబ పాలనల నుంచి విముక్తి చెందాలంటే, ఓటర్లు అంద రూ చెయ్యి గుర్తుకు ఓటేసి, కాంగ్రెస్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎమ్మెల్యేగా భీంభరత్‌కు గెలిపించుకుని యువ వికాసం విద్యార్థులకు 500000 విద్యా భరోసా కార్డు పొందాలని వివరించారు. అంతేకాకుండా ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్‌నేషనల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తామని తెలిపారు.